GEMINI TOOTH POWDER
జెమిని పండ్లపొడి
తెల్లని ఆరోగ్యవంతమైన పండ్లకోసము వాడండి

హైదరాబాదు ఎడిషన్
ఉదయం
హైదరాబాదు
శనివారం
24-6-1978
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER : TARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం : 65
సంచిక : 82
పుటలు : 6
వెల : 30 పైసలు

శ్రీ గణేష్ నగల
5
గణేష్ గోల్డ్ కవరింగ్స్

బోర్డు తీర్పుపై చరణ్, జె.పి. తీవ్ర విమర్శ

పార్టీకి చావుదెబ్బని హెూం మంత్రి: సహచరులతో చర్చల తర్వాత తుది నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 23 జనతా కేంద్ర పార్లమెంటరీ బోర్డు గురువారం గైకొన్న నిర్ణయం జనతా పార్టీకి 'మృత్యు ఘంటా నాదం' అని హెూం మంత్రి శ్రీ చరణ్‌సింగ్ వ్యాఖ్యానించారు.

సూరజ్‌కుండ్ అతిథిగృహంలో సన్నిహిత సహచరులతో గంటసేపు సమాలోచన జరిపిన అనంతరం శ్రీ చరణ్‌సింగ్ విలేఖరులను కలుసుకున్నారు.

ప్రపంచంలో నైతికశక్తి అనేదివుంటే అది తప్పకుండా పనిచేస్తుంది అంతిమ విజయం సాధిస్తుంది అని శ్రీ చరణ్‌సింగు విలేఖరులతో అన్నారు.

ఇప్పుడు మీ వ్యూహం ఏమిటి అని విలేఖరులు ప్రశ్నించగా, నైతికశక్తులు మీకు విజయం ప్రసాదిస్తాయి అని మాత్రమే ఆయన సమాధానమిచ్చారు.

తన అభిప్రాయాన్ని నొక్కి చెప్పిన శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తన నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని శ్రీ చరణ్‌సింగు అన్నారు.

సూరజ్‌కుండ్ అతిథిగృహంలో జరిగిన సమావేశాలలో పాల్గొన్నవారిలో శ్రీయుతులు రాజనారాయణ్, యస్. యస్. మిశ్రా, రాదే, జార్జ్ ఫెర్నాండెజ్, మిశ్రా, సర్దార్ సింగ్ యాదవ్, అగ్నిదేవ్ సింగ్ ఉన్నారు.

సమావేశం ఆలస్యంగా వారంతా న్యూఢిల్లీకి చేరిన వెంటనే వెళ్లారు.

పార్టీకి చేటుబోలుస్థానాలు తెచ్చిపెట్టని విధేయులు పట్టుబట్టారు, 'అందరినీ సంప్రదించి నిర్ణయిస్తాము అని చరణ్‌సింగు అన్నారు.

ఇది ఇలా ఉండగా శ్రీ రాజనారాయణ్ నుండి సందేశాలు అందిన శ్రీ చరణ్‌సింగ్ పార్లమెంటరీ బోర్డు చేసిన నిర్ణయం పట్ల శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తన నిరాశను వ్యక్తం చేశారు. బోర్డు తీసుకున్న నిర్ణయం పార్టీలో ఏర్పడిన సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేయగలదని శ్రీ జయప్రకాశ్ పాట్నా నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు.

శ్రీ మురార్జీ దేశాయ్ పరిస్థితికి తగినట్లుగా వ్యవహరించి పార్టీ పిచ్చిన్నం కాకుండా కాపాడగలరని ఆశిస్తున్నానని, అందరిపట్ల కాయిన ప్రతిష్ఠ, పార్టీ ప్రతిష్ఠా పెరుగ గలవని శ్రీ జె. పి. అన్నారు.

తమ ఆధ్యక్షుడ వల్ల జనతా పార్టీలో సుహృద్భావ వాతావరణం ఏర్పడుతుందనుకున్నామని, అయితే బోర్డు నిర్ణయంవల్ల పరిస్థితి మరింత జటిల మైనందుకు పశ్చాత్తపిస్తున్నానని ఆయన అన్నారు.

బోర్డు నిర్ణయంలోని పంట చెడ్డల జోరికి పోకుండానే ఒక విషయం చెప్పదలిచామని, సభ్యులకు ప్రవర్తన నియంత్రణ నావలి అనుసరించుదాకా ఎవరూ పనిచేయజాలరని, పార్టీ మనుగడకు క్రమశిక్షణా రాహిత్యాన్ని అణచివేయడం అవసరమనీ ఆయన అన్నారు. శ్రీ రాజనారాయణ తప్పు చేశారో, ఒప్పుచేశారో తమకు తెలియదనీ, అయితే ఆయన హెచ్చరికలు అభిప్రాయాలను మన్నించాలనీ శ్రీ జె. పి. అన్నారు.

నిజామాబాద్ ప్రైవేటు ఆస్పత్రిలో 25 నిండ్ల శ్రీమతి లండాయి ప్రసవించిన వింత కవలలు. ఈ పిల్లలకు చాతీలు కరచుకొని వున్నాయి.

పదవికి రాజీనామా ఇచ్చి పరిస్థితిని విషమింపచేయద్దు: చరణ్‌కు వాజ్‌పేయి విజ్ఞప్తి

న్యూఢిల్లీ జూన్ 23

పార్టీలో సంక్షోభాన్ని మరింతగా పెంచ వద్దని విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ వాజ్‌పేయి హెచ్చరించారు. పార్టీ అధ్యక్షుడు శ్రీ చరణ్ సింగ్‌కు సదు విజ్ఞప్తి చేశారు

నేటి పొయుంత్రం సూరజ్ కుండ్ అతిథి గృహంలో శ్రీ వాజ్‌పేయి శ్రీ చరణ్ సింగ్‌తో 45 నిముషాలు సంప్రదించారు అలసటవాత శ్రీ వాజపేయి విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటరీ బోర్డు నిర్ణయం పట్ల శ్రీ చరణ్‌సింగ్ చాలా అసంతృప్తిగా వున్నారన్నారు.

అలాంటి పరిస్థితిలో ఎవరైనా ఎలా పని చేయగలరని శ్రీ చరణ్ అన్నారని మంత్రి పదవికి రాజీనామా యిచ్చే బోర్డులో ఆలోచించ వలదని తాను అయనకు సూచించానని శ్రీ వాజ్‌పేయి చెప్పారు.

సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేయవద్దనగా ఆలోచిస్తానని ఆయన అన్నారన్నారు. సూర్యాస్తమ మాత్రమే శ్రీ చరణ్‌ను తాను కలుసుకున్నానని వాజ్‌పేయి అన్నారు శ్రీ పెర్నాండెజ్ బొంబాయి నుండి తిరిగి రాగానే బోర్డు నిర్ణయాన్ని అధికారికంగా తెలియ జేసేందుకు మిరుపురమ శ్రీ చరణ్‌ను కలుసుకుంటామన్నారు

పార్లమెంటరీ బోర్డు శ్రీ రాజనారాయణ్‌ను సంజాయిషీ కోరిఖండుకుండావుండవలసిందని అభిప్రాయాన్ని శ్రీ చరణ్ వెల్లడించారు. శ్రీ రాజనారాయణ్ శ్రీ చంద్రశేఖర్‌ను వ్యక్తిగతంగా విమర్శించ లేదని, ప్రతిపక్ష సమస్యలు కొన్నిటిని మాత్రమే లేవనెత్తారని అయన తమతో జరిపిన చర్చలో అన్నారని శ్రీ వాజ్‌పేయి చెప్పారు

ఒక్క రాజనారాయణను మాత్రమేగాకుండా వీరిని 22 నుండి పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన వారందరినీ సంజాయిషీ కోరడం జరిగిందని శ్రీ వాజ్‌పేయి చెప్పగా, ఏప్రిల్ 22కు ముందు క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిని సంజాయిషీ ఎందుకు కోరలేదని శ్రీ జగన్ ప్రశ్నించారు పార్టీవారు మొదటినుండి క్రమశిక్షణా రహిత్యానికి పూను కున్నారని, అయితే ఎలాంటి చర్య తీసుకోగోరిని శ్రీ చరణ్‌అన్నారు. అందుతో శ్రీ వాజ్‌పేయి అంగీకరించారు.

రాజనారాయణ ప్రకటనలన్నిటిని తాము ఆమోదించడేదని శ్రీ చరణ్ శ్రీ వాజ్‌పేయికి చెప్పారు

పార్టీ చీలిపోయే ప్రమాదం కాని పోటీ పార్టీ ఏర్పాటు చేయబడే ప్రమాదం కాని లేదని విదేశీ వ్యవహారాల మంత్రివెప్పారు శ్రీ రాజనారాయణ్‌పై ఏలాంటి చర్య తీసుకోబడలేదని పార్టీ అధ్యక్షుడిపై వ్యక్తిగత విమర్శలు చేసింది లేనిదీ మినహాయించి వలసిందిగా మాత్రమే అయన్ను కోరారని అన్నారు. శ్రీ హెగ్డే, వ్రాసే లేఖలో వ్యక్తిగత విమర్శల ఆరోపణలకు మాత్రమే సమాధానం కోరడం జరుగుతుందన్నారు. పార్టీకి శ్రేయస్కరం కాని కొన్ని ప్రకటనలు చేసిన శ్రీ రామధన్ పేరును కూడా పేర్కొన్నారు.

రాజనారాయణ్, కౌశిక్, దేవీలాల్‌కు నోటీసులు

న్యూఢిల్లీ జూన్ 23

ప్రభుత్వానికి, పార్టీకి రాజీనామాలు సమర్పిస్తామని ఆందోళన హెచ్చరికలు చేస్తున్నట్టి ఆంధ్ర మంత్రులు శ్రీ రాజనారాయణ్, పురుషోత్తం కౌశిక్‌లకు హర్యానా ముఖ్యమంత్రి దేవీలాల్‌కు నేడు సంజాయిషీ నోటీసులు జారీచేయబడినవి.

పార్టీలో సంక్షోభం మరింత తీవ్రం గాకుండా చూచేందుకు కృషి కొనసాగుతోంది. మొదటి బి ఎల్ డి దోషి శ్రీ చరణ్ ప్రకటనలో ప్రస్తుమవైంది.

బోర్డు నిర్ణయాలపై నిన్నటి సమావేశంలో శ్రీ వాజపేయి, శ్రీ రవీంద్ర తమ వ్యతిరేకతను తెలిపారు. సిద్ధరూపా పార్టీ విధి పాటించాలని బూనిన తీర్మానించడానికి ప్రయత్నిస్తారు

జనతాపార్టీ తమలో భాగమని ఒక ప్రకటన ఈ పి అభివర్ణించారు. అయినప్పుడు పార్టీని సంక్షోభం నుండి రక్షించడంలో సహాయ పడేందుకు పూను కున్నారు.

ప్రభుత్వంలో కొనసాగేందుకు తమకు సాధ్యం కాదని శ్రీ చరణ్‌సింగ్ శ్రీ వాజపేయికి చెప్పారు.

పార్టీపరిగా కృషి చేస్తున్న కేంద్ర మంత్రి శ్రీ బిజూ పట్నాయక్ ప్రధానిని కలుసుకొని తాజ పరిస్థితి గురించి చర్చించారు.

కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ భగవత్ప్రతాప్‌సింగ్ శ్రీ చరణను కలుసుకున్నారు.

శ్యామ్ నందన్ మిశ్రా శ్రీ రాజనారాయణ పక్షం నిలబడి క్రమశిక్షణా నియమాల పరిశీలనకు బోర్డుకుగల అర్హతను ప్రశ్నించారు. ప్రధాని తొలగించ్చరే పోటీపడ్డారని తాము ఆరోపించ లేదన్నారు. తాము తమ స్నేహితులు పార్టీకి రాజీనామా యివ్వాలని ఆలోచించడం లేదన్నారు.

బోర్డు నిర్ణయం విషయంలో మాడి నట్టిదని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్ ఆరోపించారు. తమ పీ ముఖ్యమంత్రి శ్రీ రామనరేష్ యాదవ్ ఎక్కువ నిర్ణయిస్తున్నారు. బోర్డు నిర్ణయం పట్ల జనతా పార్టీలో ఆకుమ్యానికి ప్రమాదం ఉందన్నారు హర్యానా ముఖ్యమంత్రి దేవీలాల్ బోర్డు తన నిర్ణయాన్ని పునరాలోచించాలన్నారు ఈ ముగ్గురు ముఖ్యమంత్రులు తమ అసంతృప్తిని వెల్లడించారు

మధ్యప్రదేశ్, గుజరాత్ ముఖ్యమంత్రులు బోర్డు నిర్ణయం పట్ల సానుభూతి వెల్లడించారు. పార్టీలో క్రమశిక్షణను నిలబెట్టడం అవసరమన్నారు.

పార్టీలో అభిప్రాయ భేదాలు పరిష్కరమై ఐకమత్యం పరిఢవిల్లడం జరుగుతుందని ఆశాభావాన్ని శ్రీ బాబు ప్రతాప్ సింగ్ వెల్లడించారు.

దేవీలాల్ వ్యాఖ్య

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ కూడ ఇదివరకెన్నడ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ జనతాపార్టీకి సంబంధించినంత వరకూ క్రమశిక్షణ చర్యలసంఘం అనేది ఏర్పాటుచేయబడ లేదన్నారు.

శ్రీ రాజనారాయణ తదితరులనుండి సంజాయిషీ కోరాలన్న నిర్ణయాన్ని పునరాలోచించాలని శ్రీ దేవీలాల్ పార్లమెంటరీ బోర్డును కోరారు.

పార్లమెంటరీ బోర్డు శ్రీ జయప్రకాశ్ అభ్యర్థనను పాటించి శ్రీ చరణ్‌సింగ్ ఆరోగ్యం బాగుపడేంతవరకూ చర్యను వాయిదా వేసివుంటే బాగుండేదన్నారు.

బిహార్ జనతా పార్టీ అధ్యక్షుడైన జగ్ జీవన్ కార్యదర్శి శ్రీ మహేశ్వరీ ప్రసాద్ సింగు అభిప్రాయపడ్డారు. నీతి పత్రికా ప్రకటనలు చేసిన ఇతర ప్రముఖ నాయకులకూడ వున్నారనీ, వారి విషయం విస్మరించరాదనీ అన్నారు.

పార్లమెంటరీబోర్డు అధికారాన్ని చరణ్ వర్గం ప్రశ్నించే అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 23:

రాజనారాయణ విషయంలో పార్లమెంటరీ బోర్డు చేసిన నిర్ణయానికి డిసెంట్ యిచ్చి పార్టీ కార్యదర్శి శ్రీ రవిరాయ్, చరణ్ సింగ్‌కు సన్నిహితులైన శ్రీ ఎన్. ఎస్. నిత్రా తదితర పాత బి. ఎల్. డి. నాయకులు గురువారం రాత్రి సమావేశమై తమలో తాము సుదీర్ఘ చర్చలు జరిపి, శుక్రవారం ఉదయం శ్రీ చరణ్‌సింగ్‌ను కలుసుకున్నారు.

వారు తమ చర్చల వివరాలను వెల్లడించలేదు. కాని వారిలో ఒకరు ప్రథమ చర్యగా క్రమశిక్షణ చర్యతీసుకునే విషయంలో బోర్డుకుగల అధికారాన్ని ప్రశ్నించగలరని తెలుస్తున్నది. ఈ వ్యవహారాన్ని పరిశీలించ దగినది క్రమశిక్షణ చర్యల సంఘం కాని పార్లమెంటరీబోర్డుకాదని వారు అభిప్రాయ పడుతున్నారు.

3 నెలల్లో బంజర్లు, మిగులు భూముల పంపిణీకి డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు జూన్ 23 ప్రభుత్వ బంజరు భూములను భూపరిమితి చట్టం కింద పట్టిన మిగులు భూములను ఇళ్ళ స్థలాలను మూడు నెలల్లోగా పేద వారికి పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఇందిరాకాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ ఎన్ శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై శాసనసభలో సంపూర్ణ చర్చ జరిగింది

శ్రీ శ్రీనివాసులు రెడ్డి తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ భూములు ఇళ్ళ స్థలాల పంపిణీ కార్యక్రమం రాజకీయ కక్షలకు ఉండకుండా ఒకనిర్దిష్ట కార్యక్రమం పెట్టుకొని మూడు నెలల్లోగా పూర్తి చేయాలన్నారు ఇళ్ళ స్థలాల పంపిణీ పేరుపెట్టుకొని అనర్హులకు ఉన్న అర్హతలు అడవుపు సిబ్బందిని వీర్పాట చేసి పరిష్కరించాలని అయన కోరారు

బంజరు భూములను సాగుచేస్తున్నవారికి 'డి' ఫారం పట్టాలను మంజూరు చెయ్యాలని అయన కోరారు అనేక సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములను ఉన్నట్టుండి రిజర్వు ఫారెస్ట్‌గా మార్చారని అయన పేర్కొన్నారు పాలనలను ఇళ్ళ బలహీన వర్గాలను అధికారులు అనధికారులుగా గుర్తించి పెట్టుకోవడం మంచి శ్రీ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు

సభ్యుల ప్రశ్నలు తెలుగులో సమాధానం: మంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23

శాసన సభ్యులు వేసిన ప్రశ్నలకు తెలుగులో సమాధానం పంపని అధికారులపై చర్య తీసుకోగలమని ముఖ్యమంత్రి డా. టి. అంజయ్య నేటి శాసనమండలిలో హామీ ఇచ్చారు.

వర్షాభావ పరిస్థితులను కోల్పోయిన పేద రైతాంగానికి సహాయపడి గురించి శ్రీ జి. పి. రత్నయ్య, శ్రీ జి. రాజుస్వామిరెడ్డి, (జనత) లడిగిన ప్రశ్నకు జవాబు పరిశీలిస్తూ మంత్రి శ్రీ పి. పి. చౌదరి ఆంగ్లంలో సమాధానం చెప్పడానికి సభాపతి అనుమతి కోరినప్పుడు శ్రీ పి. సుందరయ్య, శ్రీ ఎన్. రాఘవరెడ్డి (మార్క్సిస్టు) ప్రభృతులు అభ్యంతరం తెల్పారు.

సమాధానం ఆంగ్లంలో వున్నదని ఇకముందు తెలుగులోనే సమాధానం ఇస్తామని మంత్రి చెప్పిన దానితో సభ్యుల సంతృప్తి చెందలేదు. తెలుగులోనే సమాధానాలు యివ్వాలని సభాపతి శ్రీ దివి కొండయ్య చౌదరి మంత్రికి గుర్తు చేశారు.

జులై 1 నుండి 70 తాలూకాల్లో రైతుల భూమి వివరాల సేకరణ కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23 :

రైతులకు గల భూమి రికార్డులలయారు చేసే కార్యక్రమాన్ని జూలై 1వ తేదీ నుండి 70 తాలూకాల్లో ప్రారంభిస్తున్నట్లు రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి నేటి సాయంత్రం శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియ జేశారు.

శ్రీ పైడి (శ్రీరాములమూర్తి (కాం) అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ రైతుల భూములు మొదలైన వాటి రికార్డులు అయారు చేసే పనికు రెండ్రతులకు సమగ్రమైన పాసు పుస్తకాలు జారీ చేయడం సాధ్యం కదని అన్నారు.

పంజాబ్‌లో అమలులో వున్న రైతుల పాసు పుస్తకాలను మన అధికారులు పరిశీలించి వచ్చారని, తాము తమిళనాడు పద్ధతిని పరిశీలించి వచ్చామని కొన్ని అనుబంధ ప్రశ్నలకు మంత్రి జవాబిచ్చారు.

మంగళవారం పాసు పుస్తకాలు సవరీ చేసే నిమిత్తమే ఇప్పుడు రైతులరికార్డు తయారు చేసేదని చేయడంలేదన్నట్లు శ్రీ జనార్దన రెడ్డి వివరించారు.

రాష్ట్రంలో రైతులకు ఇంత వరకు 23, 42, 000 తాత్కాలిక పాసుపుస్తకాలు జారీ చేయబడినవని మంత్రితెల్పారు. ఇంకా 47 లక్షల మందికి శాశ్వత పుస్తకాలు పంపిణీ చేయవలసి వుందని మంత్రి వివరించారు.



ఏ పార్టీ బతకాలన్నా కనీస క్రమశిక్షణ అవసరం

-చంద్రశేఖర్

న్యూఢిల్లీ, జూన్ 23:

పార్టీలో క్రమశిక్షణ నెలకొల్పడానికి పార్లమెంటరీబోర్డు గురువారంనాడు గైకొన్న నిర్ణయాన్ని జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ నేడు సమర్థించారు. పీ వ్యక్తిపీ లగొడవపరచడం బోర్డు ఉద్దేశ్యంకాదని అయన అన్నారు.

పార్లమెంటరీ బోర్డు నిర్ణయం జనతా పార్టీకి చావుదెబ్బగా శ్రీ చరణ్‌సింగ్ అభివర్ణించడం గురించి విలేకరులు శ్రీ చంద్రశేఖర్‌ను ప్రశ్నించారు. "ఈ స్థితికి పరిణామాలు రావడం దురదృష్టకరం. కాని కనీస క్రమశిక్షణ లేకుండా పీ పార్టీ మనలేదు. ఒక్కొక్కసారి కొన్ని అప్రియమైన నిర్ణయాలు చేయవలసి వస్తుంది. పీ వ్యక్తిపట్ల అగౌరవంతో మాత్రం ఇది జరగదు" అని అయన అన్నారు.

పార్లమెంటరీ బోర్డుకు క్రమశిక్షణ చర్య తీసుకునే అధికారంలేదని శ్రీ రాజనారాయణ్‌ల శ్రీయుతులు యస్. యస్. మిశ్రా కొన్నాళ్ళుగా పన్నుతున్న వాదన గురించి విలేకరులు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాంకృష్ణ హెగ్డేను ప్రశ్నించారు. ఈ వాదనలో వాస్తవాలని శ్రీ హెగ్డే అన్నారు.

పార్టీకి క్రమశిక్షణ సంఘం లేదుకాబట్టి క్రమశిక్షణ చర్యలకు ఆ క్రమం లేదనివాదిస్తే ఎలాగని శ్రీ హెగ్డే ప్రశ్నించారు.

పార్లమెంటరీ బోర్డు గురువారంనాడు శ్రీ రాజనారాయణ్ నుంచి సంజాయిషీ కోరాలని నిర్ణయించే ముందు ఇందుకుగల దేశవ్యాప్తంగా పార్టీలో రాగల పరిణామాల గురించి కూడా పరిశీలించినట్లు తెలుస్తున్నది.

పార్లమెంటరీ బోర్డుకు క్రమశిక్షణ చర్య తీసుకునే అధికారంలేదని శ్రీ రాజనారాయణ్ తదితరులు అభిప్రాయపడ్డారు. పార్టీలో పెచ్చు పెరుగుతున్న క్రమశిక్షణ రాహిత్యాన్ని అణచివేయడానికి కేంద్ర నాయకత్వం గట్టిగా వ్యవహరించకపోతే తాము రాష్ట్రస్థాయిలో క్రమశిక్షణ అమలు చేయడం కష్టమని ఈ నాయకులు తెలిపారు.

పార్టీలో క్రమశిక్షణ అవశ్యకతపై జాతీయ కార్యవర్గం ఏప్రిల్ 22వ తేదీన గైకొన్న నిర్ణయాన్ని రాష్ట్ర శాఖల ద్వారా అమలుకు తీసుకువస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం మేమొదటి వారంలో ఒక సర్క్యులర్ పంపింది.

పార్టీ వ్యవహారాలపై జవాబుదారీ విమర్శలకు పాల్పడరాదని క్రమశిక్షణ రాహిత్యాన్ని అణచివేయడానికి తీవ్ర చర్యలు గైకొనగలమని జాతీయ కార్యవర్గం ఏప్రిల్ 22 వ తేదీన పేర్కొంటూ సర్క్యులర్ పంపింది.

ఈ విషయంలో కొందరు జనతా ముఖ్యమంత్రులు, రాష్ట్ర పార్టీ నాయకుల అభిప్రాయాలు కూడా బోర్డు సమావేశంలో పక్కకు వచ్చాయి. పార్టీలో పెచ్చు పెరుగుతున్న క్రమశిక్షణ రాహిత్యాన్ని అణచివేయడానికి కేంద్ర నాయకత్వం గట్టిగా వ్యవహరించకపోతే తాము రాష్ట్రస్థాయిలో క్రమశిక్షణ అమలు చేయడం కష్టమని ఈ నాయకులు తెలిపారు.

పార్టీలో క్రమశిక్షణ అవశ్యకతపై జాతీయ కార్యవర్గం ఏప్రిల్ 22వ తేదీన గైకొన్న నిర్ణయాన్ని రాష్ట్ర శాఖల ద్వారా అమలుకు తీసుకువస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం మేమొదటి వారంలో ఒక సర్క్యులర్ పంపింది.

పార్టీ వ్యవహారాలపై జవాబుదారీ విమర్శలకు పాల్పడరాదని క్రమశిక్షణ రాహిత్యాన్ని అణచివేయడానికి తీవ్ర చర్యలు గైకొనగలమని జాతీయ కార్యవర్గం ఏప్రిల్ 22 వ తేదీన పేర్కొంటూ సర్క్యులర్ పంపింది.

మజ్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి

లచ్చన్న వ్యాఖ్య

హైదరాబాదు, జూన్ 23

జనతాపార్టీ జాతీయ నాయకులు సమర్థంగా వ్యవహరించి, అధికారంలోకి వచ్చిన ప్రజల ఆశలను నెరవేర్చాలని, రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న పేర్కొన్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ రాజనారాయణ్‌కు పార్టీ పార్లమెంటరీ బోర్డు సంజాయిషీ నోటీసు జారీ చేయడంపై వ్యాఖ్యానించమని కోరగా, శ్రీ లచ్చన్న పై విధంగా చెప్పారు.

ఖాదీబోర్డు నిధుల దుర్వినియోగంపై దర్యాప్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23 :

కాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి గుంటూరు శాఖలో టుఫెస్ బాధితుల సహాయ నిధులు దుర్వినియోగానికి సంబంధించిన ఆరోపణలు గురించి నెలరోజుల్లో దర్యాప్తు చేయిస్తామని, అప్పుడు అవసరమైతే ఆ ఆరోపణలను టుఫెస్ నిధుల దుర్వినియోగం గురించి దర్యాప్తు చేసే విభాగానికి నివేదించ గలమని, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి శ్రీ పరకాల శేషావతారం నేటి సాయంత్రం శాసన సభలో హామీ ఇచ్చారు.

నిధులు దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు లేవని, మామూళ్ళు ఏమూలనూ అనేక రాష్ట్ర నాయకులు, శాసనసభ పక్ష నాయకులు కేంద్ర నాయకత్వం ఈ విషయంలో కటినమైన వైఖరి అవలంబించాలని కోరారు. అనేక మంది యం. పి. లు, ఇతర పార్టీ ప్రముఖులుకూడా అగ్రనాయకులకు లేఖలు, టెలిగ్రాములు గట్ట కొద్ది రాశారు. అప్రియమైన నిర్ణయాలు గైకొనవలసి వచ్చినా సరే క్రమశిక్షణ అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

మంత్రి అడిగిన ప్రశ్నకు సమాధానం యివ్వడం లేదని ప్రతిపక్ష సభ్యులు లేచి నిలబడి ఆగ్రహంతో ఉపన్యాసాలు ఇవ్వగా, దర్యాప్తుకు ఘటించిన కమిటీ ఫారెస్ట్‌గా మార్చారని అయన పేర్కొన్నారు పాలనలను ఇళ్ళ బలహీన వర్గాలను అధికారులు అనధికారులుగా గుర్తించి పెట్టుకోవడం మంచి శ్రీ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు

సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వడం లేదని ప్రతిపక్ష సభ్యులు లేచి నిలబడి ఆగ్రహంతో ఉపన్యాసాలు ఇవ్వగా, దర్యాప్తుకు ఘటించిన కమిటీ ఫారెస్ట్‌గా మార్చారని అయన పేర్కొన్నారు పాలనలను ఇళ్ళ బలహీన వర్గాలను అధికారులు అనధికారులుగా గుర్తించి పెట్టుకోవడం మంచి శ్రీ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు

ఏజంట్లు కావలెను

1979 కేలండర్లు మరియు కీ తెయిన్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. ఎక్కువ కమీషను, ఎక్కువ బోనసు అతి కొద్ద డిస్కౌంట్లో కైబాలో అర్పాం గలదు సంప్రదించండి.

Sree Venkateswara Calenders
P. B. No. 282.
Sivakasi-626123.

కావలెను

అనుభవంగల మరియు అర్హులైన బ్రోంపెడ్డర్లు కావలెను.

పీటం డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో కనీసం 5 సం. ల అనుభవం గలిగిన వారియందు కావలసిన కోరబడుచున్నది. అర్హులు వారు తమ పూర్తి వివరాలతో దరఖాస్తులు 30—6—78 లోగా దరఖాస్తు నెం. 12001 c/o ఆంధ్ర పత్రిక, విజయవాడ—3 కు పంపవలెను.

ఆంధ్ర సచిత్రవారపత్రిక చదవండి!

బెసెంట్ థియసాఫికల్ కాలేజ్, మదనపల్లె.

కాలేజి 3—7—1978 న తేదీన తెరువబడును. ఇంటర్ మీడియట్ మరియు డిగ్రీ తరగతులకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది 30—6—1978. ఒక రూపాయి నగదు రూపమున గాని, పోస్టు ఆర్డర్ ద్వారా గాని చెల్లించి కాలేజి ఆఫీసు నుండి ప్రవేశ దరఖాస్తు ఫారము, ప్రాస్పక్టస్ పొందవచ్చును.

తేది. 15.6.78.

డి. కోదండపాణి,
ప్రిన్సిపాల్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్టు కార్పొరేషన్

అడిషనల్ చీఫ్ సివిల్ ఇంజనీరువారి కార్యాలయము,
ముషీరాబాద్, హైదరాబాదు.
తేది 20—6—1978.

టెండరు నోటీసు నెం. 3 తేది 13-6-1978 కు సవరణ

(టెండర్లు తెరుచు నడువు తేది 18—7—1978.)

పై టెండరు నోటీసులోని 4 వ అంశములో ప్రదేశం సిరిసిల్ల కరీంనగర్ అని ఇవ్వబడినది. దీనిని కుమ్మం అని గమనించగలరు. 5 వ అంశములో ప్రదేశం పేరు రీజినల్ వర్క్ షాపు, కరీంనగర్ అని ఇవ్వబడినది. దీనిని కనిగిరి అని గమనించగలరు.

(సం) పి. శివరామయ్య,
అడిషనల్ చీఫ్ సివిల్ ఇంజనీర్.

APSRTC/223/78/CED.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్ కార్పొరేషన్

ముషీరాబాద్
హైదరాబాదు-500020 (ఆం. ప్ర)

టెండరు నోటీసు

1978 అక్టోబరు మొదలుకొని అటుపై మూడేండ్లపాటుగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ యొక్క బస్ టిక్కెట్లు వెనుకభాగమున ఏడాదికి మనపాలు 80 కోట్లవరకు ప్రకటనలు ప్రింటుచేయుటకు ప్రకటనలు స్వీకరించుటకై ప్రముఖ పబ్లిసిటీ సంస్థలు లేదా వ్యక్తులమండి మరియు సంస్థలమండి నిర్ణీతఫారములో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు ఫారమునకు ఒక్కొక్క దానికి రు. 10 లు చెల్లించి చీఫ్ ట్రాఫిక్ మానేజర్, పి.టి.ఎస్ ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాదు—500020 వారినుండి పొందవచ్చును. తిరిగివేసిన టెండరుతోపాటుగా ధరావతు డిపాజిట్ క్రింద రు. 1000 లకు పేమాస్టర్ ఆండ్ మేయర్, పి. ఎ. ఎస్. ఆర్. టి. సి., హైదరాబాద్ వారినుండి పొందిన లోకాపరుసీదును జత పర్చి తేది 14—7—78 నాడు లేక అంతకుముందుగా చీఫ్ ట్రాఫిక్ మానేజర్, వారికి పంపవలెను. పదవ టెండర్లు తేది 15—7—78 నాడు ఆ సమయమున హాజరుకాగోరు టెండరుదారులు లేదా వారి ప్రతినిధులు సమక్షంలో తెరువబడును. ఇంకా చీమైనా వివరములుకావలసి యున్నయెడల చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ వారిని సంప్రదించవచ్చును.

హైదరాబాదు,
తేది 7.6.78.

(సం) ఆర్. ప్రభాకరరావు,
చైర్మన్—కమిషనర్ & జనరల్ మేనేజర్.

APSRTC/229/78/OPD.

విశాఖపట్నం పోర్టు ట్రస్టు

ఇంజినీరింగ్ శాఖ

టెండరు నోటీసు

"పోర్టు ప్రాంతంలోనూ మరియు సింబమార్త్ నగరంలోనూ 'జి' క్వార్టర్బయొక్క మార్టాయిడ్ రూఫింగ్ పునరుద్ధరించు పనికి (జి—1 నుండి జి—28)" (అంచనా విలువ రు. 32,696—00) అనుభవం గల కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లను 13—7—1978 సా. 3.00 గంటల వరకు స్వీకరించెదరు. టెండర్లు అదే రోజు సా. 3.00 గంటల తర్వాత తెరువబడును. టెండర్లను ఆఫీసు పని వేళలలో 12—7—78 వ తేదీ వరకు మాత్రమే జారీ చేయుదురు. పై తేది మరియు సమయము తర్వాత అందిన టెండర్లు పరిశీలించబడవు. టెండర్లకు టెండరు డాకుమెంట్లు జారీ చేయుటకుగాను అటువంటి సమయంలో వారికి గల పూర్వానుభవము మాచించు పత్రములు, ఐటమ్ సార్టెన్సీ, సర్టిఫికెట్, ఇన్కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, మరియు ఫారములైనవుడు పార్టిసిపేషన్ డీటులనుదాఖలు చేయాలి.

టెండరు పేపర్లు జారీకి దరఖాస్తులు 10—7—78 వరకు మాత్రమే అంగీకరించెదరు. పదవ తేదీకి తర్వాత అందిన దరఖాస్తులు పరిశీలించబడవు.

అనక్తిగల టెండర్లు రు. 50—00 (డూప్లికేట్ రూపాయలు మాత్రం) పైనాన్షియల్ అడ్వయిజరు అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు (అల్లోకేషన్ నెం. 3851) వారికి చెల్లించి ఇనిషియల్ రసీదును జతపర్చి క్యూటివ్ ఇంజినీర్(ఎం), విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారికి టెండరు ఫారముల నరఫరా నిమిత్తం దాఖలు చేయాలి. పోస్టల్ ఛార్జీలకు అదనంగా రు. 10 చెల్లించి డాకుమెంట్లు పోస్టు ద్వారా పంపబడును. కాని యిందుకు గాను పైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారికి కిరు సుం చెల్లించుటకు ముందు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఎం), వారి అనుమతి పొందవలసియుంటుంది. ఆ విధంగా అనుమతి తీసుకొనినో టెండరు డాకుమెంట్ల ఖరీదును, పోస్టల్ ఛార్జీలకు చెల్లించిన డబ్బు నిట్టి పరిస్థితులలో తిరిగి యివ్వబడదు.

ప్రతి టెండరు ధరావతు మొత్తమును లోబుగా పైనాన్షియల్ అడ్వైజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారికి చెల్లించి, రసీదు తీసుకొనవలెను. లేదా పైనాన్షియల్ అడ్వైజరు అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారికి చెల్లించి, రసీదు తీసుకొనవలెను. టెండరు ధరావతును ఒక ప్రత్యేక పైన కవరులో వుంచి పదరు కవరును సీల్డు కవరుకు జతపర్చవలెను. ధరావతు గల కవరును మొదట తెరచెదరు. ధరావతు చెల్లించకుండా ఎచ్చిన టెండర్లు తెరువబడవు.

పై నిబంధనలు పాటించక ఏ పార్టీ కైనను ఏ కారణము చూపకుండా టెండరు ఫారము జారీ చేయకుండుటకు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఎం), విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారు హక్కు కలిగియుందురు.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఎం)

ఇటీవల చివాలో జరిగిన సిటీ బాడ్మింటన్ పోటీలో విజయవాడ జట్టు రాష్ట్ర చాంపియన్షిప్‌ను గెలుచుకున్నది. ఈచిత్రంలో నిడుమానుండి కుడికి) రంజన్‌కుమార్‌రాయ్, (మెన్స్ సింగిల్స్, డబుల్స్) అంజనేయులు, శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి (జిల్లా కలెక్టరు, రాష్ట్ర క్రీడామండలి అధ్యక్షుడు) సిహెచ్ పున్నయ్యచౌదరి (కార్యదర్శి) పి. మధాకర్ (బాలుర సింగిల్స్ డబుల్స్ పురుషుల డబుల్స్‌విజేత) మురళీధరు ఉత్తను జూనియర్ క్రీడాకారుడుగా బహుమతి గ్రహీత ఉన్నారు

మతసహనం, దైవచింతనలకు బ్రహ్మోత్సవాలు అవసరం

- మంత్రి విరమాచినేని సలహా

గుడివాడ, జూన్ 23 : గుడివాడ పట్టణం బగవ్వాధపురంలోని శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో నూతనంగా నిర్మించిన అద్దాల మందిరానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ వీరమాచినేని వెంకటనారాయణ ఇటీవల ప్రారంభోత్సవమేస్తూ దేవాలయాలలో బ్రహ్మోత్సవాలు జరపడంవలన మత సహనం, దైవచింతన పెరిగి సర్వమానవ శ్రేయస్సుకు దోహదం చేయగలదని అన్నారు.

సభకు పార్లమెంటు సభ్యుడు శ్రీ మాగంటి అంజిబాబు అధ్యక్షత వహిస్తూ రాజకీయాలకు తావివ్వకుండా దేవాలయాన్ని అభివృద్ధి పరచాలని కోరారు. శ్రీ అంకినీడు అధ్యాయన పండపానికి ప్రారంభోత్సవం జరిపారు.

మంత్రి శ్రీ వెంకటనారాయణ మాట్లాడుతూ మనదేశంలో వివిధ మతాలవారు ఉన్నప్పటికీ మతం, దేవుడున్నాడని నమ్మే సంస్థలాన్ని మట్టుకు ఏకత్వం ఉన్నదని, అంటూ పైనాన్ని పూజించడం రాజ్యాంగానికి వ్యతిరేకంకాదని అన్నారు. దేశంలో ఒక దశాబ్దకాలంనుండి ప్రజలకు దైవచింతన, ఆధ్యాత్మికభావం పెరిగిందని అన్నారు. ఈ దేవాలయం నిర్మాణ పట్ల సంతృప్తిని వ్యక్తంచేస్తూ తక్కువకాలంలోనే అభివృద్ధి పరచినందుకు పాలక వర్గాన్ని, ట్రస్టు బోర్డు అధ్యక్షుడు శ్రీ బొప్పన బాపినీడు ప్రసిడెంటు మంత్రి అభినందించారు.

తరువాత ట్రస్టుబోర్డు అధ్యక్షులు శ్రీ బొప్పన బాపినీడు ప్రసాద్ తదితర పాలకవర్గ సభ్యులు దేవాలయంవద్ద మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితులు శ్రీ మాస్ తాతాచార్యుల వారు నేతృత్వంలో వేదోక్తంగా మంత్రిని ఆశీర్వదించారు. మంత్రి శ్రీ వెంకటనారాయణ, శ్రీ అంకినీడు, శాసన సభ్యుడు శ్రీ కటారి సత్యనారాయణబాబును ఆధ్యక్షులు శ్రీ బాపినీడు నూతన వస్త్రాలతో సత్కరించారు.

(మిగతా 2 వ కాలంలో)

గణిత శాస్త్ర సిద్ధాంతాల నిరూపణలో సూత్రాలు

భారతీయ గణిత శాస్త్రజ్ఞుని ప్రతిభ

పూనే, జూన్ 23 : అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని అట్లాంటాలో జరిగిన ఒక చర్చా సదస్సులో సమర్పించిన ఒక పత్రంలో ప్రొఫెసర్ శ్రీ రావ్ ఎస్. అభయంకర్‌కు అమెరికన్ మాథ్ మెటిక్స్ అసోసియేషన్‌వారి షానెట్ బహుమానం లభించింది. 1976 వ సంవత్సరంలో ఆత్యుత్తమ పత్రంగా దీనిని ఆ బహుమతి ఇచ్చారు.

ఇక్కడి భాస్కరాచార్య ప్రతిష్ఠాన (శుద్ధ గణిత అధ్యాయన సంస్థ) నిర్వహించే గణితశాస్త్ర విశిష్టతుడైన ప్రొఫెసర్ అభయంకర్, గణిత శాస్త్రంలోని సిద్ధాంతాల నిరూపణకు మాత్రాల ద్వారా సూక్ష్మ పద్ధతిని పాటించటానికి తాముచేసిన కృషికి యీ అవార్డు లభించిందని తెలియచేశారు. ఆయన తాము సమర్పించిన పత్రంలో అనేక సూత్రాలను పొందిక పరిచారు.

ఇకడి ప్రతిష్ఠాన్‌ను, రెండు సంవత్సరాల కిందట ఆయన వెంకట్పారు. ఈ సంస్థలోకెక్కలలో పట్టభద్రులు స్థాయిలోని విద్యార్థులకుటు, అధ్యాపకులకూ ఉన్నత గణితవిద్యలు అఖిలభారత సదస్సులూ, వేసవి అధ్యాయన కార్యక్రమాలు నిర్వహించబడుతూ వుంటాయి.

వన్ను లేకుండా వుండే విరాళాలను స్వీకరించే ప్రయోజనంకోసం యీ ప్రతిష్ఠానంకి, శాస్త్రీయ పరిశోధన సంస్థగా కేంద్ర ప్రభుత్వ శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానశాఖ, గుర్తింపు ఇచ్చింది.

కీవ్రరకైలాస శిఖరాన్ని అధిరోహించిన పారాట్రూపర్స్‌బృందం వాయకుడు శ్రీ కిరన్ ఖందర్ కుమార్.

సైన్యానికి చెందిన నలుగురు పారాట్రూపర్స్ ఇటీవల జయప్రదంగా అధిరోహించిన కీవ్రర కైలాస శిఖరం

హక్కులతోపాటు బాధ్యతలను గుర్తించాలి:

హరిజనులకు శ్రీమతి సావిత్రి చెన్నారెడ్డి హితవు

పామర్రు, జూన్ 23 : తమ హక్కుల కోసం పోరాడటంతో పాటు, బాధ్యతలను కూడా గుర్తెరిగి వ్యవహరించాలని హరిజనులకు శ్రీమతి సావిత్రి చెన్నారెడ్డి హితవు చెప్పారు.

రుణాలు పొందినవారు వాటిని వెంటనే తిరిగి చెల్లించడంలో శ్రద్ధ వహించాలని ఆమె కోరారు.

రు 16 వేల వ్యయంతో నిర్మాణమైన శ్రీ లాల్ బహదూర్ కో—ఆపరేటివ్ మిల్కు సప్లయి సొసైటీ భవనానికి ఆమె ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ కె. సాంబశివరావు స్వాగతం పలికారు. వ్యాయశాఖమంత్రి శ్రీ వాడేల్ల భాస్కరరావు అధ్యక్షత వహించారు. శ్రీ కె. రామమోహనరావు కూడా ప్రసంగించారు. శ్రీ సీనయ్య వందనసమర్పణ చేశారు.

హరిజనవాడలో జరిగిన సభలో శ్రీమతి సావిత్రి, ఎం. ఎల్. ఏ., శ్రీ కె. సత్యనారాయణ ప్రసంగించారు.

వీరంకీలాకులో జరిగిన బహిరంగ సభలో బలహీన వర్గాలకు ఉద్దేశింపబడిన ఆర్థిక కార్యక్రమాలను వివరించారు. శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ కె. రామమోహనరావు మాట్లాడారు.

చోరగుడిలో మూడు ఎలిమెంటరీ పాఠశాల భవనాలకు శ్రీమతి సావిత్రి చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ వాడేల్ల భాస్కరరావు అధ్యక్షత వహించగా, శ్రీయుతులు ఎం. వి. ఎస్. బ్రహ్మానందం, కె. పాండురంగనాయకులు, కె. అదినారాయణ, డి. ఎస్. ఎస్. శర్మ ప్రభృతులు పాల్గొన్నారు.

అకుమూరులో రు. 68 వేల వ్యయంతో నిర్మాణమైన అప్పర్ ప్రమరీ పాఠశాల భవనానికి శ్రీమతి సావిత్రి ప్రారంభోత్సవం చేశారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. అంకినీడు అధ్యక్షత వహించారు. శ్రీ వాడేల్ల భాస్కరరావు కూడా ప్రసంగించారు.

శ్రీ కానాని రామమోహనరావు స్వాగతం పలికారు. శ్రీ కె. సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మహిళామండలి భవనానికి శ్రీమతి సావిత్రి చెన్నారెడ్డి శంకుస్థాపన చేశారు. శ్రీమతి కె. బాలమ్మ రామమోహనరావు వందనసమర్పణ చేశారు.

గండిగుంటలో రు. 55 వేల వ్యయముతో నిర్మాణమైన అప్పర్ ప్రమరీ పాఠశాల భవనానికి శ్రీమతి సావిత్రి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వాడేల్ల భాస్కరరావు సభకు అధ్యక్షత వహించారు.

బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి సహాయాన్ని గూర్చి ఆయన వివరించారు.

శ్రీ కె. సత్యనారాయణరావు, శ్రీ ఎం. అంకినీడు, కె. కనకరాజు, బి. రామారావు, కె. రామమోహనరావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ దండమూడి ప్రకాశరావు, శ్రీ పై. రామశేషయ్య స్వాగతం పలికారు.

పొగాకు రైతులకు తోడ్పాటు: కేంద్రమంత్రిధారియా హామీ

డి.ఎం.కె. అభ్యర్థన తోసివేత

నెల్లూరు, జూన్ 23: పొగాకు రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను గురించి రాష్ట్ర జనతా వాయకుడు శ్రీ జి. వి. కొండయ్య నిన్న కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మోహన్ ధారియాతో సుదీర్ఘచర్చలు జరిపారు. ధరలు బాగా పడిపోవడం, ఆ ధరలకు కూడా విక్రయించలేక కారుచౌకగా పరకు రైతులు అమ్మివేసుకోవలసి రావడంవల్ల రైతులు ఈ సంవత్సరం తీవ్రంగా నష్టపోయారని చెబుతూ వారి సమస్యలను పరిష్కరించవలసిందని శ్రీ ధారియాను, శ్రీ కొండయ్య కోరారు. ఈ విషయంలో చేయవలసింది పకాలంలో చేస్తామని మంత్రి వాగ్దానం చేశారని, శ్రీ కొండయ్య పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఇదిలా ఉండగా రైతులు పకాలంలోనే గాక లాభసాటి ధరలకు కూడా తమ ఉత్పత్తులను విక్రయించుకోగలగడానికి వివరంగా చర్చలు జరిపేందుకు ఆంధ్రప్రదేశ్‌లోపొగాకు రైతుల సమావేశాన్ని తక్షణం ఏర్పాటు చేయవలసిందని కోరుతూ, శ్రీయుతులు జి. వి. కొండయ్య, బి. పాపిరెడ్డి (మాజీ పార్లమెంట్ సభ్యుడు), ఆనం వెంకటరెడ్డి (మాజీమంత్రి) డి. వరసింహయ్య (మాజీ ఎం. ఎల్. ఏ), ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి ఎం. ఎల్. ఏ) ప్రభృతి నెల్లూరుజిల్లా జనతా వాయకులు సంయుక్తంగా కేంద్రమంత్రి శ్రీ ధారియాకు టెలిగ్రాం పంపారు.

మార్కెట్ విషయంలో తమ పరిస్థితి ఏమిటో రైతులు ఆకలింపు చేసుకోగలిగేందుకుగాను, రైతులు పంటలు పండించేలోగానే ఈ సమావేశం ఏర్పాటు చేయవలసిందని వారు కేంద్ర మంత్రిని కోరారు. మోసకారులయిన వర్తకులు ఈ ఏడాది పొగాకురైతులనుదోచుకుతిన్నారని, వారిబారి నుంచి రైతులను కాపాడాలంటే ఈ సమావేశం ఏర్పాటు విషయం అత్యవసర విషయంగా పరిగణించాలని కూడా కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేయబడింది. (వ్యా.ని)

కాయ్‌లాండ్ ఉప ప్రధాని శ్రీ సంతరన్ హాంగ్లాదరం, 17వ తేదీన రాష్ట్రపతి సంజీవరెడ్డికి కలుసుకున్నారు.

యూరియా స్వాధీనం

పీఠాపురం, జూన్ 23 ఇక్కడ ఒక వ్యాపారి గిడ్డంగినుండి దొంగిలింపబడినట్టు చెప్పబడుతున్న 430 బస్తాల యూరియాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంలో ఒక వ్యక్తిని అరెస్టు చేశారు.

పాక్ రాయబారి మృతి

లండన్, జూన్ 23 బ్రిటన్‌లో పాకిస్థాన్ రాయబారి తోమ్మాంట్ మహమ్మదాలీబోగ్రా బస్ గండోలుతో వెట్ ఉదయంకొట్టారు మృతి చెందారు.

వయోజన విద్యకు డైరెక్టరేట్

తిరుపతి, జూన్ 23 : వయోజన విద్యకు ప్రత్యేక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని, ఈ కార్యక్రమం సమర్థవంతంగా అమలు జరపడానికై ప్రతి శాఖలో స్పెషలాఫీసర్లను నియమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టింది.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ బి. వెంకట్రామారెడ్డి భక్తుడ తిరుపతిలో వయోజన విద్యా కార్యకర్తల సభకు ప్రారంభోత్సవం చేస్తూ పై విషయం చెప్పారు.

ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు చేసేందుకు పదవీవిరమణ చేసిన ఉపాధ్యాయులు, నిరుద్యోగులయిన యువకులు, సంఘసేవకులు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్. ఎస్. ఎస్. వంటి యువక కేంద్రాల సేవలను వినియోగించుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.

సహకార మంత్రి శ్రీ అమరనాథరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

సత్యజిత్‌రేకి ఆక్స్‌ఫర్డ్ డాక్టరేట్

లండన్, జూన్ 23 ప్రసిద్ధి చారితీయ చలనచిత్ర దర్శకుడు శ్రీ సత్యజిత్ రేకి ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నేడు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. చలనచిత్ర జగత్తుకు అయన చేసిన సేవను గుర్తించి యీ డాక్టరేట్ యివ్వడం జరిగింది.

శ్రీ రే తమ్ముడైన శారదరేవు మేధా సంపత్తిని ప్రేక్షకుని కనుల ముందుంచాడని ప్రత్యేకచిత్రంలో పేర్కొనడం జరిగింది.

ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంనించి గౌరవ డాక్టరేట్ ఇంతవరకు పొందిన చలనచిత్ర ప్రముఖుల్లో శ్రీ రే రెండవవారు. 16 సం.ల క్రిందట వారీ చప్లిన్‌కు ఈ గౌరవం జరిగింది.

ఏజంట్లు కావలెను

విద్యార్థి గ్రూపుకు 100 మంది ఏజెంట్లు కావలెను. పూర్తి కాలము లేదా పరిమిత కాలంలో పనిచేయగలరు. రూ 5000 సంపాదించండి. మీకు సమీపంలోని గుజరాత్ సేలింగ్స్ బ్రాంచిని సంప్రదించండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

[మెడికల్ & హెల్త్ డిపార్ట్‌మెంట్]

స్టేట్ హెల్త్ ట్రాన్స్‌పోర్టు ఆర్గనైజేషన్, సంజీవరెడ్డినగర్, హైదరాబాదు—38.

టెండరు నోటీసు

నెం. 187474/Y/4.C/77/6.

మెడికల్ & హెల్త్ డిపార్ట్‌మెంటు యొక్క వాహనాలకు చెందిన అలోపాథిక్ యూనిట్లకు రీకండిషనింగ్ మరియు మెటలింగ్ చేయుటకు సంబంధించిన టెండరు నోటీసు నెం. 187474/Y/4C/77/1 యొక్క టెండర్లు చేరుటకు ఆఖరు తేది 7—7—1978 వ తేదీ సా. 3.30 గం.ల వరకు ఈ క్రింది సంతకందారునిచే పొడిగించడమైనదని ఇందుమూలముగా తెలుపబడినది.

[సం] విద్యాసాగర్.
స్టేట్ హెల్త్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసు.

DIPR NO. 584 adv/78

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, యాదగిరిగుట్ట.

భోనగిరి తాలూకా, నల్గొండజిల్లా (ఆం.ప్ర)

టెండరు నోటీసు

యాదగిరిగుట్ట దేవస్థానమునకు సీలింగ్ ఫ్యానులు సప్లయిచేయుటకు టెండరులు మరియు కోట్లనుండి సీలువేసిన కోటేషన్లు కోరబడుచున్నవి.

"పూర్తి బిగింపులు మరియు రెడ్యుసేటర్లతో పాటు "క్రాంప్టన్" లేదా "బజాజ్" లేదా "పోలియంట్" వారి 48"ల సీలింగ్ ఫ్యానులు 50 నెంబర్లు, మరియు 42"ల సీలింగ్ ఫ్యానులు 50 నెంబర్లు సప్లయి చేయుట"

కొటేషన్లు చేరవలసిన ఆఖరు తేది 30.6.1978 సా. 4 గం. నదరుకొటేషన్లు అదే దినమున సా. 4.30 గం. లకు ఈ క్రింది సంతకందారునిచే ఈ ఆఫీసులో టెండరు దారులు లేదా వారి అధికారం పొందిన ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. అనక్తిగల పార్టీలు డిపాజిట్ క్రింద రు. 1,000 లకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యాదగిరిగుట్టనందు చెల్లింపబడునట్లు డి. డి. రూపములోనైనను లేదా దేవస్థానం ఖజానాలో చెల్లించి చలానాపొంది జతపర్చి మాకు కోటేషన్లను తెలుపుకొనవలెను.

[సం] కన్జర్వేటర్ ఆఫీసర్.

ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు

అప్పీలు నంబరు CCCA
నెం. 104/1976 వ సంవత్సరము.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ రిప్రజెంటెడ్ బై ఇట్సు జనరల్ మేనేజరు,
హైదరాబాదు ——— అప్పీలు వాది.
VS
బి. వి. రంగారావు S/O బి. వెంకటేశ్వరరావు, గ్రామము అగిరిపల్లిపోస్టు, గన్నవరం తాలూకా, కృష్ణాజిల్లా ——— అప్పీలు ప్రతివాది.

కోర్టువారి 1974 వ సంవత్సరము డిసెంబరు నెం 31 వ తేదీ O S. 17 of 1971 of IV Additional Judge, City Civil Court మీద చేయబడిన అప్పీలు.

అప్పీలు ప్రతివాదియగు

విదేశీ సరుకులపై మోజు వదు: శాస్త్రజ్ఞులకు గవర్నర్ హితవు

హైదరాబాదు, జూన్ 23:

విదేశాలనుండి వస్తోంది ఏదైనా అది చాలా మంచిదని ప్రజలను పొగుడుకోవాలని రాష్ట్ర గవర్నర్ శ్రీమతి శారదాముఖర్జీ శాస్త్రజ్ఞులకు హితవు చెప్పారు. దేశంలో అయా రకపరిస్థితుల్ని బట్టి వస్తువులు చాలా బాగున్నాయనీ, ఏవిధంగానూ విదేశీ వస్తువులకు తీసిపోవనీ అమె అన్నారు.

ఆలిండియా బయోమెడికల్ సంస్థ ఉస్మానియా వైద్యవిద్యాలయంలో కలిసి బయోమెడికల్ ఇంజనీరింగ్‌పై ఏర్పాటు చేసిన సదస్సును ప్రారంభిస్తూ శ్రీమతి ముఖర్జీ శాస్త్రజ్ఞులు తాము భారతీయులమనే గర్వంతో కృషిచేయాలని ఉద్బోధించారు. ఆరోగ్యసంరక్షణ వైద్య పద్ధతిలో సాగు అభివృద్ధులు కొత్త శాస్త్రీయ పద్ధతులను ప్రవేశపెట్టినందువల్ల ఆశించిన ఫలితాలు లభించునని అమె అన్నారు. కృత్రిమమైన అవరోధాలను, పెత్తందారీ పద్ధతి ఆలోచన నశించి అభివృద్ధిచెందాలని అమె శాస్త్రజ్ఞులను కోరారు. మనమధ్యగల అడ్డంకులను తొలగించుకొని ప్రజలకు సేవ చేయాలన్నారు. మంచి చెడ్డలాలోచించకుండా మోజుతో విదేశీ సంస్థలతో వ్యాపారపు ఒప్పందాలు చేసుకోడం మంచిది కాదని అమె అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం తాత్కాలిక ఉపాధ్యక్షుడు శ్రీ బి. పి. ఆర్. విఠల్ సదస్సుకు అధ్యక్షత వహించారు. 6వ ప్రణాళికా కాలంలో ఉస్మానియాలో బయోమెడికల్ కోర్సును ప్రవేశపెట్టటం జరుగుతుందన్నారు. సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ అల్లాడి ప్రభాకర్ స్వాగతం చెప్పారు.

ఎలెక్ట్రానిక్స్ ప్రొఫెసర్ డి. సి. రెడ్డి సదస్సు చర్చించనున్న విషయాలను వివరించారు.



ఇటీవల హైదరాబాదులో 'పాతువాదం—సూతం—విజ్ఞానం' గురించి శ్రీ వేంకటేశ్వర వొ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసరు కె. సచ్చిదానందమూర్తి ప్రసంగించినప్పటి దృశ్యం. రాష్ట్ర సాహిత్య అకాడెమీ అధ్యక్షులు డాక్టర్ బి. గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

బ్యాంకు అధికారుల సహాయ నిరాకరణ ఉపసంహరణ

బొంబాయి, జూన్ 23

శుక్రవారం 12వ తేదీన లోక్ సభ్యుల అనంతరం, బ్యాంకు అధికారులు ప్రారంభించిన మేనేజిమెంట్లకు సహాయ నిరాకరణ వెంటనే ఉపసంహరించుకోవలసిందిగా అఖిల భారత బ్యాంకు అధికారుల సంఘాలు సమ్మెకు, ఆందోళన సంఘాలకు ఆదేశాలనిచ్చింది.

బ్యాంకు సమస్యల పట్ల ప్రజలకు అతిశయ కలుగుతూంటా ఉండేందుకు, బ్యాంకింగ్ పరిశ్రమలో సమస్యాత్మక వాతావరణాన్ని సృష్టించి, పెట్టుబడి పెట్టిన పరిశ్రమలకు అరిచే వివరాలపై ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్‌తోను, భారతప్రభుత్వంతోను చర్చలు జరిగి ప్రారంభించేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమ్మెకు పర్తిరా ప్రకటన నొక్కింది.

తిరిగి చర్చలు ప్రారంభించే విషయాలలో ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ గాని భారతప్రభుత్వం గాని కట్టిన షరతులని అవలంభించరని సమస్యా పరిష్కారమే, బ్యాంకు అధికారుల సహాయ నిరాకరణ విరమణ నిర్ణయం పట్ల బ్యాంకింగు పరిశ్రమలలో సమస్యల పరిస్థితిని నివారించేయాలన్న సమస్యా వాంఛ వెల్లడవుతోందని ప్రకటనలో పేర్కొనబడింది.

తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి

హైదరాబాద్, జూన్ 23

తిరుమల, తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెంపుపై వెళ్లినందున వారిస్థానే దేవాదాయశాఖ జాయింట్ కమీషనరు శ్రీ కె. ఆనందరావు మొదలార్యం అదనపు బాధ్యతలను స్వీకరింప నిర్ణయించబడ్డారు. రెండు రోజుల క్రితం ఆదనపు బాధ్యత నిర్వహణకు తిరుమల వెళ్లారు.

శ్రీ బ వే జా

హైదరాబాద్, జూన్ 23 హైదరాబాద్ ఆలిండియా రేడియో స్టేషన్ డైరెక్టర్‌గా శ్రీ జె. పి. బవేజాబదలీ బాధ్యతలు స్వీకరించారు.

శ్రీ బవేజా ఇంతకుముందు కైపూర్‌లో ఆలిండియా రేడియో స్టేషన్ డైరెక్టర్‌గా వున్నారు.

నారాయణఖేడ్ సమితిలో ప్రయోగాత్మక ప్రాతిపదికపై రాత్రి పాఠశాలల నిర్వహణ

హైదరాబాదు, జూన్ 23: ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు పెద్దలతో చదువు నిలిపి వేయకుండా జాగ్రత్త తీసుకోవడానికి మెదక్‌జిల్లా, నారాయణఖేడ్ సమితిలో ఒక నూతన పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకాన్ని 8 గ్రామాలలో ప్రయోగాత్మక ప్రాతిపదికపై ప్రారంభిస్తారు.

తమ తల్లి దండ్రులకు పొలం పనులు, యితర వృత్తులలో సాయపడేందుకు 12 ఏళ్ళలోపు బాలలు ప్రాథమిక దశలో విద్య పూర్తిచేయకుండా చదువుకునే అవకాశం కల్పించటానికి ఈ పథకాన్ని అమలు పరుస్తున్నారు. ఈ విధమైన విద్యార్థులు వృత్తులకులటంకం కలుగకుండా ఈ పథకం క్రింద సాయంకాలం 7 గంటలనుండి 10 గంటల వరకు రాత్రి పాఠశాలలు నడుపుతున్నారు. శాశ్వత ప్రాతిపదికపై ఈ పాఠశాలలో పని చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమించింది.

ఈ రకమైన పాఠశాలలు బాగా ప్రచారం లోకి వచ్చాయి. ఉదాహరణకు హనుమంతరావు పేటలో గత వీడాన 30 మంది విద్యార్థులతో పాఠశాల ప్రారంభమైంది. ఇపుడు ఆ పాఠశాలలో ఒకటవ తరగతి 67 మంది, 2 వ తరగతి 48 మంది చదువుకుంటున్నారు. రాత్రి పాఠశాల పథకం పేదల మధ్యలో చదువు మానివేసిన వారిలో కాకుండా, అయా గ్రామాలలో నిరక్షరాస్యులను నిర్మూలించటానికి కూడా తోడ్పడుతుంది.

మధిర తాలూకా రైతులకు పాడి పశువుల పంపకం

మధిర, జూన్ 23: మడుపల్లి గ్రామంలోని సన్నకారు రైతులు, బలహీన వర్గాలకు 18 గేదెలు, 8 జర్సీ ఆవులు, 32 జర్సీ దూడలను ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. జెనర్జీ పంపిణీ చేశారు. ఈ పాడిపశువులు కొనుగోలుకు రు. 90 వేలు ఖర్చు అయింది. అవు దూడలను పెంచుటకు దాదా నిమిత్తం రు. 51 వేలు గ్రామీణ బాంకు వారు ఖరు పెట్టారు.

మా ఖా రు

మధిర తాలూకా, మామిళ్లూరు గ్రామంలోని నిరుపేదలకు 13 ముర్రా జాతి గేదెలను జిల్లా కలెక్టరు శ్రీ జెనర్జీ పంపిణీచేశారు. ఈ పాడి పశువుల కొనుగోలుకు 29 వేలు వ్యయమైనది. కలెక్టరు వెంట రీజినల్ జాయింట్ డైరెక్టరు శ్రీ జి. వి. జి. కృష్ణమూర్తి ఉన్నారు.

సిరిపురం

సిరిపురం గ్రామంలోని నిరు పేదలకు ఖమ్మం జిల్లా కలెక్టరు 23 ముర్రా పాడి గేదెలను, 17 జర్సీ ఆవులను, 20 జర్సీ ఆవు దూడలను పంచి పెట్టారు. వీటిని కొనుగోలు చేయటానికి రు. 112 వేలు ఖరు అయింది. నాగార్జున గ్రామీణ బాంకు రు. 11 వేలు పెట్టి కొనుగోలు చేసిన 6 గేదెలను కలెక్టరు వారికి పంపిణీ చేశారు. దూడల పెంపకానికి ఒక్కొక్కరికి రు. 1600 చొప్పున 20మందికి అర్థిక సహాయం అందజేశారు.

మ ధి ర

ఇటీవల మధిరలో 7 జర్సీ ఆవులు, ఒక ముర్రా జాతి గేదెను సన్నకారు రైతులకు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. జెనర్జీ పంపిణీ చేశారు. ఈ పాడి పశువుల కొనుగోలుకు మధిర గ్రామీణ బాంకు రు. 26500 వెచ్చించింది.

12 మంది శాస్త్రవేత్తలకు భట్‌నగర్ బహుమతి

న్యూఢిల్లీ, జూన్ 23 1976 సంవత్సరానికి ఎస్. ఎస్. భట్‌నగర్ బహుమతి 12 మంది శాస్త్రజ్ఞులకు ఖనిజాలు, పారిశ్రామిక విజ్ఞానశాస్త్ర పరిశోధనాసంస్థల ప్రకటించింది. ఈ బహుమతి మొత్తం రు. 10 వేలు. 1958లో దీన్ని చేయబడినప్పటి నుండి ఇంతవరకు 100 మంది శాస్త్రజ్ఞులకు ఈ బహుమతి ఇవ్వబడింది.

జనతాపార్టీ ప్రభుత్వాల పనితీరుపై సమీక్షా సంఘం

న్యూఢిల్లీ, జూన్ 23: జనతాపార్టీ పునరుజ్జీవన సంఘం గురువారంనాడు ఇక్కడ సమావేశమై రెండు ఉప సంఘాలను నియమించింది.

ఒక సంఘం కేంద్రం లోనూ, జనతా అధికారంలోగల రాష్ట్రాలలోనూ ప్రభుత్వాలు పనిచేస్తున్న తీరును సమీక్షించటానికి ఉద్దేశించబడింది. రెండవది పార్టీ విభాగం పనితీరును సమీక్షించ గలదు.

ఈ రెండు సంఘాలను ఆగస్ట్ 15 వాటికి నివేదికలు సమర్పించ వలసిందిగా కోరటం జరిగింది.

19 మంది సభ్యులు గల పునరుజ్జీవన సంఘానికి పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ కన్వీనరు ఈ సంఘం గత ఏప్రిల్‌లో బాధ్యతా కార్యవర్గం చేపట్టాలని చేయబడింది. ఈ సంఘం గత రెండు రోజులుగా సమావేశమై ఉపసంఘాలను నియమించాలని నిర్ణయించింది.

అప్పుల రద్దు కోరవద్దు: చెన్నారెడ్డి సలహా

అనిగడ్డ, జూన్ 23: వివిధ సంస్థలు ఇచ్చిన ఋణాలను రద్దు చేయమని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావద్దని దివిసీమలోని ప్రజలను ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి కోరారు.

గత నవంబరులో తుపాను, ఉప్పెనలకు గురైన కారణంగా తమకు ప్రభుత్వం మంజూరు చేసిన ఋణాలను రద్దు చేయాలంటూ వెళ్లిన చీటాల్లా ముఖ్యమంత్రిని ప్రజలు అర్థించారు.

ఈ ప్రాంతం బాగా నష్టపోయిన మాట నిజమేనని, అయినా నెత అంతగా దెబ్బ తిన లేదని, వ్యవసాయం ఇంకుమించు వ్యాపారాలు స్థాయిలోనే జరుగుతోందని, కనుక వారికోర్కె పూర్తిగా సమర్థనీయం కాదని ముఖ్యమంత్రి అన్నారు. పంటలు ప్రజలను చూచి మనం ఎంతో నేర్చుకోవాల్సి ఉంటుందని చెప్పారు. వారు పంటలకు కాందిశీకులుగా వచ్చి, మంచి భూములను ప్రభుత్వంనుంచి సంపాదించి ఒక్క దశాబ్దంలో వాటిని సుస్థిరాలుగా మార్చారని, ఇప్పుడు దేశంలోని వ్యవసాయక రాష్ట్రాలన్నింటిలోకీ పంజాబే అగ్రమానికంగా తయారయిందని అయన చెప్పారు.

మనం నైతిక దార్శనాన్ని పెంచుకోడమే గాక, మనంతగా అదృష్టవంతులుకాని వారిని గురించి కూడా ఆలోచించాలన్నారు. ప్రజల నుంచి ప్రభుత్వం రాబట్టే సొమ్ము అవసరమైన వారికోసం వినియోగించబడుతుందన్నారు.

పెకింగ్ దగ్గర పెద్ద అణువిచ్ఛేద యంత్రం

న్యూఢిల్లీ, జూన్ 23 ప్రపంచంలోకెల్లా పెద్దదయిన అణు విచ్ఛేదయంత్రాన్ని వీర్పాటు చేసేందుకు చైనా పెకింగ్ సమీపంలో ఒక స్థలాన్ని ఎంపికచేసింది. చైనీయులు ఈ యంత్రాన్ని బడెండ్లలో తామే నిర్మించ గలమని ఆశిస్తున్నారు.

సబ్సిడీ ధరకు విద్యార్థులకు ఎక్సర్‌సైజ్ పుస్తకాల సరఫరా

-విద్యామంత్రి ప్రకటన

చిత్తూరు, జూన్ 23: గత ఏడాది మాదిరిగానే ఈ ఏడు కూడా విద్యార్థులకు సబ్సిడీ ధరలకు ఎక్సర్‌సైజు పుస్తకాలు లభించగలవని విద్యాశాఖామంత్రి శ్రీ బి. వెంకటరామిరెడ్డి విన్న ఇక్కడ పి.టి.ఐ. విలేకరికి తెలియజేశారు.

ఎక్సర్ సైజు పుస్తకాలను నేరుగా విద్యార్థుల సహకారసంఘాలకు లేక సొసైటీలలోని సహకార సంఘాలకు సరఫరా చేయబడగలవని అయన చెప్పారు. ఈ పుస్తకాల పంపిణీ సక్రమంగా జరిగేటందుకు తీసుకోవలసిన చర్యలగురించి అధికారులు బుధవారంనాడు హైదరాబాదులో చర్చలు జరపనున్నారని అయన తెలియజేశారు.

అనంతపురంలో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని తాను ఆసక్తితో వున్నానని అయితే యు.జి.సి. అనుమతి కోసం వేచివున్నామని అయన చెప్పారు.

కడపలో గిరుల శాస్త్రం, లోహశాస్త్రములో పి. జి. కోర్సులు ప్రారంభించాలని ప్రభుత్వం సంకల్పించినదని అయన తెల్లగించారు. ఈ సరుకుల విలువ రు. 3 కోట్ల 39 లక్షల 55వ వేలు.

రాజధానిలో 26 న ప్రదర్శన

వెల్లూరు, జూన్ 23: భూమి శిస్తు రద్దు చేయాలని, పేదలకు ఇండ్ల స్థలాలు యివ్వాలని, అంజరు భూములు మంజూరు చేయాలని, కుల, మత విచక్షణ లేకుండా నిరుద్యోగ భృతి యివ్వాలని కోరుతూ జూన్ 26 న హైదరాబాదులో జనతాపార్టీ అధ్యర్యాన పదివేలమందితో ప్రదర్శన జరుగుతుందని శ్రీ జి. సి. కొండయ్య ఈ నెల 17 వ తేదీ పొదుంత్రం జరిగిన కావలి తాలూకా జనతా కార్యకర్తల సమావేశంలో ఉద్ఘాటించారు. మాజీ మంత్రి శ్రీ ఆసం వెంకటరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరిగే ప్రదర్శనకు ఈ జిల్లానుంచి ఎక్కువ సంఖ్యలో పాల్గొనవలసిన విజ్ఞప్తి చేశారు. సర్వశ్రీ బేజవాడ పాపిరెడ్డి, ఎం. మాధవరావు, జి. కొండపనాయుడు, అయ్యపురెడ్డి, వై.సి. రంగారెడ్డి, ధనికుల నరసింహం, ఎం. వెంకయ్య వారుయిదు మాట్లాడారు. (స్వ.వి.)

ఏజన్సీ అలవెన్సు తగ్గింపు ఉపసంహరణకు విజ్ఞప్తి

భద్రాచలం, జూన్ 23: ఏజన్సీ అలవెన్సు తగ్గింపుపట్ల భద్రాచలం తాలూకా తెలంగాణా వాస్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ కె. పాండురంగా చార్యులు, కార్యదర్శి శ్రీయం. సుధాకర్ ఒక సంయుక్త ప్రకటనలో తమ ఆందోళన వ్యక్తం చేస్తూ వెంటనే ప్రభుత్వ ఉత్తర్వునుఉపసంహరించుకోవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రికి, గిరిజన సంక్షేమ, అర్థికమంత్రులకు విజ్ఞప్తి చేశారు.

ఏజన్సీ అలవెన్సు రూ. 54 లు నుంచి రూ. 20 లకు తగ్గించిన, 1974 సంవత్సర నుంచి అదనముగా చెల్లించబడిన అలవెన్సు తిరిగి వాపసు చేయడం ద్వారా ఒక్కొక్కరు రూ 1500ల నుంచి రూ. 2000 వరకు చెల్లించ వలసి యుంటుందని అన్నారు.

ఈ సమస్యను సత్వరం పరిష్కరించకపోయినట యితే ఉద్యోగులు శాంతియుత ఆందోళన చేపట్టగలరని వారు హెచ్చరించారు.

భద్రాచలం తాలూకా ఏజన్సీ ప్రాంతంలో నెలకి ఐదు వుపకార్యం, వైద్య సదుపాయం లేని గ్రామాలు చాలా కలవని ఈ సంస్థ ప్రకటనలో అనారోగ్యం మన్య ప్రాంతపు అలవెన్సు తగ్గించుట ప్రభుత్వ ఉద్యోగులకు తెల్సు అని అన్నారు. (స్వ. వి.)

ఇంటర్ ఉర్దూ ఫలితాలపై దరాఖాస్తుకు విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ విలేకరి)

హైదరాబాదు, జూన్ 23

కిర్దూ బోధనాభాషగా ఇంటర్‌మీడియట్ పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు ఫారంలో స్వాతంత్ర్యదినం నాడు కాలాలను గురించి దిద్దుబాటు చేసుకోవలసిందిగా జాతీయ విద్యార్థి సంఘం రాష్ట్రశాఖ సభ్యత్వాన్ని కంటా తీర్మానించింది.

జాతీయ విద్యార్థి సంఘం ఆధ్వర్యాన జరిగిన ఈ సభకు పలువురు ఉర్దూ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంఘ సేవకులు హాజరయ్యారు. జాతీయ విద్యార్థి సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ మహ్మద్ జలీల్ పీఠి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు మహ్మద్ ఇసిక్, ఎం. ఏ. అహ్మద్, యెమే అలీ అరబీ, అటా అహ్మద్, ఎస్ కె. అహ్మద్‌లిద్దీన్, సిజహార్ హుస్సేన్, కె ఎం. అలీఖుద్దీన్, జగదీశ్ మోర్, ఎం. వెంకటాచారి, కె. యాదిపరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

ఉర్దూ భాషాభివృద్ధికి కనీవాలయస్థాయిలో ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటుచేయాలని, ఉర్దూబోధనా భాషగా హాజరయ్యే పరీక్షల ఫలితాల పర్యవేక్షణకు ఒక ప్రత్యేకాధికారిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. శ్రీ మహ్మద్ షఫీ వుల్ రహమాన్ పెందన సమర్థన చేశారు.

ముఖ్యమంత్రికి టైపిస్టుల సంఘం కార్యదర్శి కృతజ్ఞత

హైదరాబాదు, జూన్ 23:

తాత్కాలిక ఉద్యోగులకు పోలో అర్హత పరీక్ష నిర్వహించాలని నిర్ణయించినందుకు, రాష్ట్ర టైపిస్టు, స్టెనోగ్రాఫర్ల సంఘం ముఖ్యమంత్రికి కృతజ్ఞత తెలియజేసింది.

సంఘం కార్యదర్శి శ్రీ ఎ. బుచ్చయ్య ఒక ప్రకటన చేస్తూ, ఈ నైకర్యాన్నిబట్టిల్లోల్లో తాత్కాలిక సిబ్బందికి కూడా వర్తింపచేయాలని విజ్ఞప్తి చేశారు. టైపిస్టులు, స్టెనోగ్రాఫర్లను కూడా లోగడ పున్నవట్టి ప్రకారం ఈ పరీక్షకు హాజరు కావడానికి అనుమతించాలని కోరారు.

గుజరాత్ సేవింగ్స్ నోటీసు

★ పద్మావతి ★ తిరుపతి ★ తిరుమల ★ బాలాజీ ★ వెంకటేశ్వర ★ కృష్ణా గ్రూపులలో

సభ్యులైనవారందరు తమతమ నెలసరి వాయిదాలను ప్రతినెల 15వతేదీలోపుగానీ లేదా నెలసరి డ్రా తేదికి 10రోజు ముందుగా గాని చెల్లించవలసిందిగా కోరబడుచున్నారు. సాధారణంగా అన్ని డ్రాలు ప్రతి నెల చివరి ఆదివారంనాడుగాని లేదా నెలలో ఆఖరురోజునగాని తీయబడతాయి. మీ నెలసరి వాయిదా సొమ్మును ఈ క్రింది విధముగా చెల్లించవచ్చును.

(1) గుజరాత్ సేవింగ్స్ బ్రాంచిలో దేనిలోగాని

(2) ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచిలో దేనిలోగాని పిట్టి రుసుములు లేకుండా చెల్లించవచ్చును. ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్ మీరు చెల్లించిన మొత్తమునకు రసీదును యిచ్చి గుజరాత్ సేవింగ్స్ వారు మీకు యిచ్చిన గ్రూపు పాస్ పుస్తకంలో నమోదు చేస్తుంది.

(3) వైశ్య బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచిలో దేనిలోగాని, పిట్టి రుసుములులేకుండా చెల్లించి; మీమొత్తమును మాండ్సి బ్రాంచి, బొంబాయి-9 లోని గుజరాత్ సేవింగ్స్ వారి ఖాతాకు మెయిల్ ట్రాన్స్‌ఫర్ చేయమని కోరండి. అందు మీ పూర్తి పేరు, పాస్ పుస్తకం నెంబరు, గ్రూపు పేరు తెలియపర్చండి.

(4) ఇండియన్ బ్యాంకు బ్రాంచిలో దేనియందైనను :— ఉచిత మెయిల్ ట్రాన్స్‌ఫర్‌ద్వారా మీరు చెల్లించినసొమ్మును వారి వైల్-పర్లే బ్రాంచి,బొంబాయి-400057లో గుజరాత్ సేవింగ్స్ వారి ఖాతాకు టి.టి.ద్వారా జమ చేయమని కోరండి. మీ పూర్తి పేరు, గ్రూపుపేరు, సభ్యత్వం నెంబరు తప్పక తెలియపర్చండి.

(5) మనియార్డరు ద్వారా గాని లేక బొంబాయిలోని ఏ తపాలా కార్యాలయంపైగాని పోస్టల్ ఆర్డరు ద్వారా లేదా ఏ బ్యాంకు డిమాండు డ్రాఫ్టు లేదా స్థానిక చెక్కుద్వారా లేదా మా స్థానిక బ్రాంచిలో నగదుగా చెల్లించవచ్చును.

గుజరాత్ సేవింగ్స్ సభ్యులందరికి సభ్యత్వం తీసుకొన్న వెంటనే పూర్తి పైకం చెల్లించినపుడు లేదా అన్ని వాయిదాల సొమ్ము పూర్తిగా చెల్లించినపుడు, వారు చెల్లించిన డబ్బు సురక్షితంగా వారినుపొందుటకు బ్యాంక్ గ్యారంటీ యివ్వబడుతుంది.

మీ నెలసరి వాయిదాలను క్రమంతప్పకుండా ప్రతినెల 15వ తేదీలోగా లేదా డ్రా తేది 10రోజుకు ముందుగా చెల్లించండి.

అధిక వివరాలకు మీరు సమీపంలోని బ్రాంచిని సంప్రదించండి.

గుజరాత్ సేవింగ్స్ వారిచే తమ సభ్యులు, ఏజంట్లు ప్రయోజనం కోసం జారీ చేయబడిన ప్రకటన.

గుజరాత్ సేవింగ్స్

ప్రాంతీయ కార్యాలయం :
5-1-751, బ్యాంక్ వీధి,
కోఠి, న్యూ తాజ్‌మహల్ హోటల్ యెదుట,
హైదరాబాద్-500 001 ఫోన్: 57406
గాంధినగర్, కోటుబాలి బిల్డింగ్, బీ సెంటురోడ్,
విజయవాడ-3. ఫోన్: 72152

ఆంధ్రప్రదేశ్ అంతటా 29 బ్రాంచిలు ★ భారతదేశమంతటా బ్రాంచిలుగలవు

నేడే చూడండి!
రామకృష్ణలో
(ప్రదర్శన)
నవరంగ్ శ్రీకాంత్ జంక్షన్
ఏవెంటాగోపి
నిర్మాత: శ్రీకాంత్ నహాతా
శ్రీకాంత్ లీడ్స్

పోయిన సంవత్సరం ఎవరి బహుమతులిచ్చారా?
దానిమీద సంపద పన్ను చెల్లించవలసి ఉండవచ్చు

బహుమతులు

చురీత్యా బహుమతి పన్నునుండి నిర్మిష్టంగా మినహాయింపు పొందివుండకపోతే.
సంవత్సరంలో అటువంటి బహుమతుల మొత్తం విలువ రు. 5000 మించితే ఆ ప్రతి బహుమతి మీద పన్ను విధిస్తారు.
క్రితం సంవత్సరంలో ఇచ్చిన బహుమతులకు సంబంధించిన రిటర్నులు పంపుకోవడం నేడుకు ఆఖరు తేది జూన్ 30.

మీ ఆదాయం పన్ను అధికారి వద్ద లేదా ఆదాయం పన్ను కమిషనర్ కార్యాలయంలో పబ్లిక్ రిలేషన్స్ అధికారి వద్ద మీకు ఈ రిటర్నుఫారాలు ఉచితంగా లభిస్తాయి.
ఆఖరు తేదీలోగా రిటర్నులు పంపుకోవడం మంచిది.

పన్నులు సరిగా చెల్లించండి
దేశాన్ని శక్తివంతం చేయండి

జారీచేసినవారు
డైరెక్టర్ ఆఫ్ ఇన్స్పెక్షన్
(రిసర్చ్, స్టాటిస్టిక్స్ అండ్ పబ్లికేషన్స్)
ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్
న్యూఢిల్లీ-110001

davp 78/124

నిజయవంతమయిన 14 వ సంయుక్త వారం!
రోజూ 3 ఆటలు 2.45, 6.15, 9.30
రామకృష్ణులు
సుధాష్ (ఎంబసీ కూల్డ్, హైదరాబాద్) అంజలి (సికింద్రాబాదు)
కాకతీయ 70 ఎం ఎం (వరంగల్)
రాఘవమహల్ (ఖమ్మం) బాలకృష్ణ (కరీంనగర్)
అశోక్ (నిజామాబాద్) శ్రీనివాస (నిర్మల్)
అడ్వాన్సు బుకింగ్:— రోజూ ఉ. 11 నుండి 1 గంటవరకు & సా 4 గం. నుండి 6 గం. వరకు కలదు.

విజయవంతమైన 6 వ సంయుక్త వారము!
రోజూ 3 ఆటలు 2.45, 6.15, 9.30
ధీర
వెంకటేశ (హైదరాబాద్) ప్లాజా (సికింద్రాబాద్)
అలంకార్ (వరంగల్) సుందర్ (ఖమ్మం)
వెంకటేశ్వర (కరీంనగర్) నటరాజ్ (నల్గొండ)
అడ్వాన్సు బుకింగ్:— రోజూ ఉ. 11 నుండి 1 గం. వరకు, సా. 4 గం. నుండి 6 గం. వరకు కలదు.

విజయవంతమయిన 14 వ సంయుక్త వారము!
రోజూ 3 ఆటలు సా. 2—30 సా. 6—15 రా. 9—30
పాపాలు పుణ్యమ్మ
LAKSHMI PUBS
సుదర్శన్ 70 ఎం.ఎం. (ఎయిర్‌కూల్డ్—హైదరాబాద్) రాజేశ్వరి (సికింద్రాబాద్) నవీన్ (వరంగల్)
అంబే (ఖమ్మం) తీరందాజ్ (కరీంనగర్) శకుంతల (మిర్యాలగూడ)
అడ్వాన్సు బుకింగ్ అన్ని థియేటర్లలోను రోజూ ఉ. 11 నుండి సా 1 గం. వరకు, & సా. 4 గం. నుండి 6 గం. వరకు పై తరగతులకు కలదు

గంటల పంచాంగం

1978 జూన్ 24 శనివారం శ్రీ శాలివాహన శకము సం. క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వర్షఋతువు మిథున మాసం శుక్ల పక్షం తిథి ప. 11—30, ఉ. 5—48, నక్షత్రం ఉ. 3—49, వర్జ్యం ప. 9—28 తె. 10—56 కు.

1978 జూన్ 25 ఆదివారం శుద్ధ పంచమి ప. 8—52, ఉత్తర రా. 2—28, వర్జ్యం ప. 10—36 తె. 12—07 కు.

శ్రీ శాలివాహన శకము సం. క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వర్షఋతువు మిథున మాసం శుక్ల పక్షం తిథి శనివారం

శ్రీవేంకట రంగప్రసాద్ సంపాదకుడు (1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తనమనంబునకును దా నొరులకు నవి పేయుకునికి పరాయణుడగు పరమధర్మవ్రతుడెఱుంగ్.

(మహాభారతము)

ఇప్పటికీ మించిపోలేదు

ఒక రాజకీయ పక్షంలో ప్రజాస్వామ్యం నిక్కడ అంతమై క్రమశిక్షణారాహిత్యం మొగలవుతుందో చెప్పడం కష్టం. కాంగ్రెసు పార్టీలో కొంతకాలంపాటు శ్రీమతి ఇందిరా గాంధీ అభిప్రాయానికి తప్ప ఇతరుల అభిప్రాయాలకి అవకాశం లేనప్పుడు ప్రజాస్వామ్యయొక్క అవసరాన్ని గురించి మాటాడిన వారికి ప్రస్తుతం జనతా పార్టీలో చలరేగుతున్న తుమారం వలన పైన చెప్పిన సందేహం కలగవచ్చు. జనతా పార్టీ మొదట్లోనే శ్రీ రాజనారాయణ సంజాయిషీ చెప్పుకోమని కోరింది. కేంద్ర ఆరోగ్యమంత్రి కేవలం శ్రీ చరణ్ సింగ్ ప్రతినిధిగా మాత్రమే మాటాడుతున్నట్లు పార్టీ కార్యదర్శి శ్రీ బీరాయ్ అంటున్నారు. దేశీయాంగమంత్రి ఉత్తరప్రదేశ్‌కి చెందినవారు భారతీయ లోక్‌దళం నాయకుడుగా ప్రసిద్ధి పొందినవారు. లోక్‌సభ విధి కాలం ముగిసిన తర్వాత ప్రధానమంత్రి పదవిని పోటీ పడిన ముగ్గురిలో ఒక్కరు. మొదటినుంచీ ఉత్తర ప్రదేశ్‌కి చెందినవారే ప్రధానమంత్రులుగా రావటానికి కారణం తొలి వరకు ఆ రాష్ట్రంనుంచి విందరో లోక్‌సభకి విధిక కావటమే అంటే సత్యదూరం కాదు. నేటి పరిస్థితులు కొంత వేరుగా ఉన్నాయి. ఉత్తర ప్రదేశ్ బలం ఏమాత్రం తక్కినవన్నటికి జనతా పార్టీ నిర్మాణం ఒక ప్రాంతానికి ప్రాముఖ్యం లేకుండా ఉండటానికి కారణం అవుతుంది. కాంగ్రెసునుంచి వేరుపడిపోయి భారతీయ లోక్‌దళం ఏర్పడినప్పుడు ఈ పార్టీకి కారణం సిద్ధాంతాలు మాత్రమేనని విందరో నమ్మి ఉండరు. భారతీయ లోక్‌దళం వారుగా గుర్తింపబడేవారు ఈనాడు లోక్‌సభలో చరణ్ సింగ్‌కి తప్ప ఉంటారో చెప్పటం కూడా కష్టం. ఈ పరిస్థితుల నన్నిటినీ పరిగణనలోకి తీసుకున్న తర్వాత శ్రీ చరణ్ సింగ్ అనలంబిస్తున్న ధోరణికి కారణం ఏమిటని ప్రశ్నించక తప్పదు. శ్రీ చంద్రశేఖర్ రాజకీయ నాయకులలో పెద్ద బలం ఉన్న వారిలో ఒకరుగా చెప్పవచ్చు. శ్రీ చరణ్ సింగ్, ఆయన అనుచరులు తమ పార్టీ ప్రత్యేకత్వం మీద దృష్టి పెట్టటం మొదలుపెడితే వారి లక్ష్యం మరొకటి ఏదో అని అనుకోవాలి. శ్రీయుతులు దేవీలాల్, రాజనారాయణ, యాదవ్‌ల వ్యవహారాలలో దేశీయాంతర మంత్రికి జనసంఘం వర్గంగా వర్తించడం మరొక తప్పు. ఆయన నిష్పక్షపాతి కాకపోవటం వలన ఆయన నిష్పక్షపాతి కాకపోవటం వలన ఆయన ఉద్దేశం ప్రస్తుతం ఆయనకి మద్దతు ఉన్నట్టు తోచదు. లేనప్పుడు ఆయన ఏందుకు ఇంత తెలివి దిగుతున్నారన్న ధోరణిని అనలంబించారో సరిగా అర్థంకాదు. జనతా పార్టీ అధ్యక్షులని ఎన్నుకున్నవారిలో విందరికో ఆ పార్టీలో జరుగుతున్న అంతర్వ్యాపారాలు విరుత్సాహపరుస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న పార్టీ కూడా అదే కనుక జనసామాన్యంలో తమ మీద నమ్మకం కదిలేటు చూసుకునే బాధ్యత జనతా నాయకులమీద ఉంది. పార్టీ అధ్యక్ష పదవిలో ఉండే వ్యక్తికూడా శ్రీ చరణ్ సింగ్‌వంటి వారితో అవసరమైనప్పుడు సర్దుబాటు చేసుకోనక తప్పదని గ్రహించాలి. నైతిక శక్తులే గెలుస్తాయని శ్రీ చరణ్ సింగ్ ప్రకటించారు కాని, జనతా అగ్రనాయకులు అందరూ కలిసి పని చెయ్యగలరని ఆశించాలి.

'బెల్' సిబ్బంది గృహనిర్మాణం: 'హడ్కో' రు. 1.34 కోట్ల బుణం

హైదరాబాదు, జూన్ 23: నగరంలోని బి. హెచ్. ఇ. ఎల్. కర్మాగారంలో పని చేసే తక్కువ ఆదాయ సిబ్బందికి వెయ్యగృహాల నిర్మాణ పథకం నిమిత్తం రాష్ట్ర పారిశ్రామిక ప్రాథమిక సౌకర్యాల కల్పన సంస్థ కోటిన రు. 1.34 కోట్ల రుణం ఇవ్వటానికి హడ్కో 'హడ్కో' అమోదించింది.

ఈ గృహాల నిర్మాణ పనిని బి. హెచ్. ఇ. ఎల్. యాజమాన్యం 65 ఎకరాల భూమిని రాష్ట్ర పారిశ్రామిక ప్రాథమిక సౌకర్యాల కల్పన సంస్థకు అందజేసింది. రు. 1.8 కోట్ల వ్యయమవుతుందని ఈ గృహాల నిర్మాణాన్ని ఎ. పి. ఐ. ఎ. సి. చేపట్టింది. గృహాలు పొందదలచిన ఉద్యోగులు చెల్లించాల్సిన 20 శాతం సొమ్మును బి. హెచ్. ఇ. ఎల్. యాజమాన్యం సిబ్బందికి రుణంగా ఇస్తుంది. గృహాల నిర్మాణం ఈ ఏడాది అక్టోబరు నుంచి ప్రారంభమై, 1979 మార్చి నాటికి పూర్తి అవుతుంది.

వెట్టిచాకిరీ విముక్తులకు ఆర్థిక సహాయం

గద్వాల, జూన్ 23: గద్వాల తాలూకా, కూచినెర్ల గ్రామానికి చెందిన 8 మంది వ్యక్తులకు వెట్టి చాకిరీ నుండి విముక్తి కల్గించి, వారి పునరావాసానికై రు. 200 చొప్పున ఆర్థిక సహాయం అందజేసినట్లు తహశీలుదారు శ్రీ జి. రాములు తెలిపారు.

దినఫలం

24-6-78 శనివారం

ఈ వం 1900 ఆషాఢ మాసం 3 తేదీ పక్షంలో ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టకపోవటం మంచిది. వ్యాపారంలో నూతన పథకాలు అమలు పెట్టగలరు. విద్యా వైజ్ఞానిక రంగాలలో, లాభిస్తుంది. మిథునం మీ ప్రయత్నాలకు ఆటంకం ఏర్పడుతుంది. అనవసరమైన వ్యయం అగుపడుతుంది. కర్కాటకం ప్రయోజనం గల పరిణామాలు ఎదురవుతాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. సింహం రాజకీయ వ్యవహారాలలో ప్రమేయం పెరుగుతుంది. మీ కార్యక్రమాలకు మార్పులు రాగలవు. కన్య సామాజిక వ్యవహారాలు లాభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. మిత్రుల సహకారం లభిస్తుంది. తుల అన్ని వ్యవహారాల్లోను ఫలితం ప్రతికూలంగా ఉంటుంది. దైవదర్శనాలు ప్రాప్తిస్తాయి. వృశ్చికం అనుకూలమైన సమయం అందు నంధి రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. ధనుస్సు రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. మకరం మీ కార్యక్రమాలు అకస్మాత్తుగా ఆటంకం ఏర్పడుతుంది. ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. కుంభం వ్యాపారంలో నూతన పథకాలు అమలు పెట్టగలరు. విద్యా వైజ్ఞానిక రంగాలలో, లాభిస్తుంది. మీనం మీ ప్రయత్నాలకు ఆటంకం ఏర్పడుతుంది. అనవసరమైన వ్యయం అగుపడుతుంది. కర్కాటకం ప్రయోజనం గల పరిణామాలు ఎదురవుతాయి. ప్రయాణాలు ఫలిస్తాయి.

ఎక్కడున్నా పేగొంగళీ అంటే...

అనలు సివిలైన తెలుగు సామెత ఉంది. బహుశా అందుకేనేమో తెలుగు వారు తలపెట్టిన, తెలుగు వాడులో తలపెట్టిన ఏ ప్రాజెక్టుకైనా అది అక్షరాలాపర్తిస్తుంది.

మనవారు పుష్కరం క్రిందట తెలుగు దేశంలో పెద్ద ఆందోళన కొనసాగింది. "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు". ఇందులో విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు. ఆంగ్లేతర అమెరికన్ కన్‌సార్టియం విశాఖలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించింది. ప్రస్తుత రాష్ట్రపతి అప్పట్లో కేంద్రమంత్రివర్గ సభ్యులు సేలం, విజయనగరం, విశాఖపట్టణం ఉక్కు కర్మాగారాల విషయంలో కేంద్రం మనుగుళ్ళు చూపించింది. అయితే సేలం ప్రాజెక్టు మాత్రమే ప్రారంభమైంది. కొద్ది కాలంలో ఉత్పత్తిని ప్రారంభిస్తుంది. మరి విశాఖ? ఇంకా ప్రాజెక్టు రిపోర్టు ఆమోదం కావాలి— స్థలం ఇంకా సేకరన జరుగుతోంది! పనే జాస్— జాప్యంలో పని ప్రారంభిస్తారని వార్త! నిజంగానే ప్రారంభమవుతుందా?

ఇంకా తొలి దశలోనే ఉంది—అంటే ఎక్కడ నెలకొల్పాలి అనే దశలో — కోస్టా అల్యూమినా కర్మాగారం అటు కరీంనగర్‌లో ఒకటి, ఇటు ఆంధ్రలో ఒకటి అంటున్నారు. ఆంధ్రది నిజంగానే వస్తుందా? ఎప్పుడు ప్రారంభిస్తారు నిర్మాణ కార్యక్రమాన్ని?

"ఆకాశవాణి" అనే ఆల్ ఇండియా రేడియో వారు ప్రచురించే ఇంగ్లీషు పత్రిక (వారపత్రిక) చూస్తే తెలుస్తుంది. మీరా రాష్ట్రాలలో ఎన్నెన్ని రేడియో కేంద్రాలున్నయో! ఆంధ్ర ప్రదేశ్‌లో అ నాటికీ, ఆ నాటికీ నాలుగే. విజయవాడ కేంద్రం దేశంలోని అన్ని కేంద్రాలలోకి బలహీనమైనది. ఉత్తరప్రదేశ్ (6), బీహార్ (4), రాజస్థాన్ (5), మధ్యప్రదేశ్ (9) మహారాష్ట్ర (8), గుజరాత్ (4), అస్సాం (4), కేరళ (4), కర్నాటక (7), ఒరిస్సా (3), ఇవి కొన్ని ఉదాహరణలు. తిరుపతిలో శక్తివంతమైన కేంద్రాన్ని పెట్టనున్నారని 1975 లో వార్త. తర్వాత వి. సి. శుక్లా గారు అక్కడ ఒక కేంద్రాన్ని అప్పుడు ఇస్తామన్నారు. కాని ఆయన తమ పదవి ప్రదేశ్‌లో ఒక్కసారం తిరగకుండానే మహాబలి కేంద్రాలను ప్రారంభించారు. ఎమర్జెన్సీ సమయం ఎలా! మరి తెలుగు దేశంలో ఇంక రేడియో కేంద్రాలు ఏర్పాటు చేయరా? ఇంకా రాష్ట్రాలలోని, ఇతర దేశాలలోని తెలుగు వారు తమ భాషలో వచ్చే కార్యక్రమాలను విని అద్భుతం అంటలేరా?

విశాఖ ఉక్కు కర్మాగారం పరిస్థితే వ్యవసాయం పెట్టిన తర్వాత రాష్ట్రానికి సంబంధించిన దీపిగార్ — నదీకూడి రైలు మార్గానికి పట్టింది. 1974లో ఇందిరా గాంధీ ఇలా పనికి ప్రారంభోత్సవం చేసినా, ఈ రోజు వరకూ ఒక్క పట్టాలు మార్గంలో పడలేదు. అంటకు కొద్ది ముందుగానో, లేక తరవాతో (ప్రారంభమైన రైలు మార్గం పనులు పూర్తి అవడమో, లాభం దశలోకి రావడమో జరిగింది. అలా కాదు. సుమారు 300 కోట్ల రూపాయలు ఖర్చు రాసున్న బొంబాయి—మంగళూరు రైలు మార్గం పని కూడా ప్రారంభించారు. ఇంకేటి వారంలో, 20 నెలలో 13.5 కోట్ల రూపాయల ఖర్చుతో బ్రాంగేపిగా మార్చిన ఘటిండా—సూరత్‌గర్ రైలు మార్గానికి రైల్వే మంత్రి ప్రారంభోత్సవం చేశారు. మరి గుంటూరు— మచిలీపట్నం మార్గం అన్నైనా ఉంది. గుంటూరు—గుంటకల్లు మార్గం మార్పు చేసి దాదాపు లేదు. పైగా ఢిల్లీ హౌరా— వల్గాండ మధ్యలో పని చేస్తాము. ఆ తరవాత నల్గొండ — జడికూడి అంటారు. ఇదే న్యాయం పూర్తి అవుతుంది? రెండు ప్రాంతాలు ఏవి మొదలు పెట్టవద్దు గదా? దీనిని అంగీకరించకూడదని పట్టుపట్టినప్పుడు దక్షిణ మన పార్లమెంటు సభ్యులు కోరారు. ఉత్తరప్రదేశ్ మన్ స్వర్గానికి? విడదీయలేం — భద్రాచలం మార్గం మాట రైల్వే మంత్రి పిడుగు. క్రొత్త రైళ్లు, ప్రయాణికుల వసతులు అంటూ రాష్ట్రానికి ప్రజలను మభ్యపెడుతున్నారు. అంటే కాని కొత్త రైలు మార్గాలను మాత్రం వెయ్యడం లేదు. ఏపిఎస్సీ ప్రాంతంలో రైలు మార్గం రావడం, అల్యూమినా కర్మాగారం ఎక్కడ పెట్టారు అనే దాని మీద ఆధార పడి ఉంది. కొత్త రైలు మార్గం వేయరుట. అన్నీరూ రైల్వేలోకి రావాలి కనుక, భువనగిరి పుకోట దగ్గర యీ కర్మాగారం పెట్టారని ఒక వార్త. మిగతా రాష్ట్రాలలో (ఉ. కొంకణ్‌లో ఎరువుల కర్మాగారం కోసం రైలు మార్గం) సిమెంటు కోసం రైలు మార్గాలు వేస్తారు. లేకపోతే రైలు మార్గం చేసి, ప్రాజెక్టు పెట్టండి అంటారు. ఆంధ్ర ప్రదేశ్ విషయంలో మాత్రం యీ సూత్రాలు వర్తించవు! అసలు రాష్ట్రంలో ఉన్న ప్రధాన రైలు మార్గాలనుకలపే లింకు రైలు మార్గాలు వేయాలని వీరికి తట్టదేం? గోదావరి, కృష్ణా నదుల నీరూ రెండు మూడు రైలు పట్టాలనేలు నిర్మిస్తే లాభం మరికి?

ఇదీ పరిస్థితి. అంటుకో గొంగళి అంటుంది. — వేసిన వేటే తన్నాను అని! మరి రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే ఎలా?

—కొ. సీతారామమూర్తి.

గుంటూరు పట్టణములోని కొన్ని పేటల ప్రజలకు సిటీబస్సులేని అసౌకర్యము

అయ్యా, గుంటూరు పట్టణమునకు చెందిన బొంగరాల బీడు, వెంగళరావు నగరము, నంబూరు నగరము, పట్టాభి పురము, కొరిటిపాడు, అనుకొని నాలుగు వర్గాలుగల దూరములోనున్న రెడ్డి పేట ప్రజలు సిటీ బస్సు లేని కారణముచే బహు విధముల బాధ పడుచున్నారు. పై నుదహరించిన పేటలలో నుండు వారు కడు బీదవారు. పేలు, పెరుగు మొదలగునవి అమ్ముకొని వారు జీవించుచున్నారు. ఉదయము, సాయంత్రము యీ ప్రజలు గుంటూరు పట్టణమునకు తిరిగి వారి పేటలు చేరుటకు సుమారు ఎనిమిది మైళ్ల దూరము నడువవలసి యున్నది. ఇక వర్షా కాలములో వారు పడే కష్టము భగవంతునికే ఎరుక. పై పేటలనుండి గుంటూరు పట్టణమునకు పోయే కాలేజి విద్యార్థులు, విద్యార్థినులు అష్టకష్టముల పాలగుచున్నారు. లోగడ పై పేటల నుండి అనుమతులకు వెళ్లాలన్నా నంటే రిక్షా చార్జీలు వారు భరించలేరు.

ప్రభుత్వము వారు ఈ విషయములను దృష్టిలకి పెట్టుకొని గుంటూరు పట్టణమునుండి, వీ సెంట్రలు నుండి బస్సు పై నుదహరించిన పేటలకు కనీసము రెండు సిటీ బస్సులు వేసి వీర్పాటు చేయుచో ప్రజల బాధలుండవని వాల పరకు సవినయ విన్నపము.

రవాణా శాఖ మంత్రివర్యులు పై చెప్పిన రెండు సిటీ బస్సులు ఏర్పాటు చేయవలసిన దిగా నా విజ్ఞప్తి.

జాగర్లమూడి వీరయ్య చౌదరి, శాంతి నిలయము, సంజీవయ్య నగరము గుంటూరు.

రాయపరంలో దొంగలబెడద ప్రజలు భయాందోళన

అయ్యా, ప్రకాశం జిల్లా పాదిరిలాంకా రాయపరం గ్రామములో దొంగల బెడద ఎక్కువగా ఉన్నది. రాత్రులు దొంగలు శిండ్లపైకి రాళ్లు రువ్వటం వలన ప్రజలు భయాందోళన చెందుచున్నారు. గ్రామములో పోలీసు లేక పోవటం వలన ఈ దొంగతనాలు జరుగుచున్నట్లు గ్రామ ప్రజలు భావిస్తున్నారు. మేము పోలీసు రిపోర్టు చేయాలంటే 20 కి.మీ దూరములో తాడివారి పల్లిలో పోలీస్ స్టేషన్ ఉన్నది. పూర్వం ఈ పోలీస్ స్టేషన్ రాయపరంలో ఉన్నది. తాడివారి పల్లిలో ఉన్న పోలీస్ స్టేషన్ రాయపరం వెళ్లాలి. ప్రభుత్వం వారు తగు ఏర్పాట్లు చేసి ప్రజలను భయభ్రాంతులు చేయవలసి కోరుచున్నాను.

కూరాడ వెంకటరత్నం, గుడ్లవల్లేరు.

అభ్యుదయ ప్రాథమిక పాఠశాల

అయ్యా, విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక విద్యలో ఉన్నత ప్రమాణాలను సాధించాలని సర్వత్రా పాన అంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాకు 20 అభ్యుదయ పాఠశాలల చొప్పున రాష్ట్రములో 600 అభ్యుదయ ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పుటానికి ఆజ్ఞలు ముదురుపరుచు. ఇందు ఎక్కడకు ప్రవేశార్హుల కర్రించి, పేద విద్యార్థులకు మాత్రం సమస్త పాఠ్యపుస్తకములు ఉచితముగా సమకూర్చునెంచుట, సంతృప్తికరం. ఈ పథకము పేదలకు చిరకాల ప్రయోజనకరమైనది. పాన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాహితానికి అభ్యుదయ సూచిక. ఇట్టి సమయములో ప్రభుత్వ అయా గ్రామాల అర్హతల పరిశీలించి అభ్యుదయ ప్రాథమిక పాఠశాలల నెలకొల్పుటకు ఎంతయో అవసరము.

గుంటూరు జిల్లాలో కొల్లూరు బిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనుసూయమ్మగారు ప్రధానోపాధ్యాయురాలుగా ఉన్నప్పుడు ఉత్తమ ఫలితాలను కూడ సమకూర్చింది సమితి, బిల్లా స్థాయిలు నుండి, రాష్ట్ర స్థాయి వరకు గల విద్యా శాఖాధికారుల ప్రశంసలను, యోగ్యతా పత్రములను పరిచిగా అందుకున్నఅదర్శ విద్యాసంస్థ... కొల్లూరు సుమారు 20 వేల జనాభా కల గ్రామం. 30 పరిసర గ్రామాలకు కూడలిపట్టు. సమస్త ప్రయాణ సాధన సంపత్తి కలది. ఇక్కడ పెద్దకుబడిన మేధ విద్యార్థులతో కూడిన గ్రామము. గురుకుల జూనియర్ కళాశాలను కూడ ఈ గ్రామములో ఉన్నారో నెలకొల్పుటకు దురుకుగా నన్నజాబులు కొనసాగుచున్నవి.

ప్రభుత్వంవారు అభ్యుదయభావిలో నెలకొల్పబోవు అభ్యుదయ ప్రాథమిక పాఠశాలను కొల్లూరు గ్రామములో పెట్టవలసిన అవశ్యకత ఎంతేని కలదని మనవి చేయుచున్నాను.

గుత్తికొండ సీతారామయ్య, రిటైర్డ్ సీనియర్ తెలుగు పండిట్, కొల్లూరు, (గుంటూరు).

యోగాసనాలు

అయ్యా, యోగాసనముల నభ్యసించుట వలన సర్వ జనులకు అనారోగ్యాలు అన్నవి లాభమును పొందవచ్చును. కాని యోగాభ్యాసమునకు సరియైన ప్రోత్సాహము లేకపోవటం అధ్యయనము నేర్చుకొనుటకు అభిలాషమునున్నది.

పై అంశములను దృష్టిలోనుంచుకొని మన విద్యా శాఖాధికారులు పాఠశాలలలో విద్యార్థులకు యోగాభ్యాసమును బోధించాలనుకున్న ప్రవేశ పెట్టిన ఎంతయో ఉపయోగకరంగా యుండునని విశ్వసిస్తున్నాను.

కొండువాయూర్ బాలసుబ్రహ్మణ్యం, అండ్ కె. ఎస్. నారాయణస్వామిఅయ్యర్ "లక్ష్మీనివాస్" నందులూరు (కడప)

బిడ్డకోసం వ్యభిచారి నాశయిస్తే...

లండన్, జూన్ 23: సంతానం లేని బ్రిటిష్ దంపతులొకరు సంతానేచ్ఛతో ఒక వ్యభిచారిని కిరాయికి తీసుకువచ్చి భర్తద్వారా కృత్రిమ గర్భధారణ చేయించారు. అయితే వారి పథకం పారలేదు, ఆ వ్యభిచారికి పుత్రోదయం కాగానే ఆమె తన జీవితాన్ని మార్చుకుని, బిడ్డను తన వద్దే ఉంచుకొనదలచింది.

లండన్ హైకోర్టు ముందుకు ఈ వివాదం రాగా న్యాయమూర్తి ఆ తల్లికి అనుకూలంగా తీర్పు నిచ్చారు. ఆమె ఇక ఎంతమాత్రం వ్యభిచారికాదని తిరిగి ఆ వృత్తి ఆరంభించదని తనకు నమ్మకం కల్గిందన్నారు న్యాయమూర్తి, బిడ్డను ఆమె జీవితాన్ని మార్చివేయాడు అన్నారాయన.

అయితే తానెట్టి పరిస్థితులలో జన్మించిందీ ఆ బిడ్డకు ఎన్నడూ తెలియనిరుదానని న్యాయమూర్తి పేర్కొనారు. ఈ తీర్పులోని వారి పేరు కూడా బయట పెట్టబడలేదు.

మానసినిమాలు

సినిమా డాన్స్

[రు. 10 బహుమతిపొందిన రచన]

మన సినిమాలలో, దొంగతనం, దుష్టశిక్షణ, శిష్టరక్షణ, గయ్యం చేయడం, మాట వేషాలు మొదలగు వాటన్నిటికీ సమయం దొస్తే!

పి. పాపరాజు, సీనియర్ ఇంటర్, కేర్ గుండ్రపోటు పామర్రు (కృష్ణా), 11.25.6, నాగిరెడ్డిపేట, నర్సరావుపేట.

ఈ క్రింది 'మాటారి సమస్యలు' సంపిన వారందరికి ఒక వెల రోజులపాటు ఆంధ్రపత్రిక సంపులుదాము. పువుకర్యాన్ని బట్టి విజయవాడ — విజయవాడ ఎడమనలో ఏదో ఒకటి సంపగలమని ఈ సమస్య పొమ్మకార్డుల్లో పంపి మాత్రమే వ్రాసి పంపవలయును.)

మేళ్ళచెరువు సమస్య

మా గ్రామం జనాభా 1200 పైగా వుంటుంది. రహదార్లు లేవు. కరెంటు లేదు. వైద్యసౌకర్యం కోసం 5 కి. మీ. దాకా ఎద్దుబండిలో ప్రయాణం చేసి ఆ తరవాత 16 కి.మీ. బస్సులో పోవాలి.

ఎం. నాగేంద్రనాయుడు, మేళ్ళచెరువు వాయల్పాడు తాలూకా (చిత్తూరు) 517214

బ్రాహ్మణ చెరువు

పేరులోని చెరువులో మంచినీటి వసుకర్యం లేదు మాకు.

పడ్డి దుర్గా ప్రసాదరావు పడ్డి జగ్గారావు కుమారుడు, బ్రాహ్మణ చెరువు, పెనుకుంట్ల పోస్టు, అనుకు తాలూకా (వ. గో.)

కరిపాడు కొరత

మా వూరికి కరెంటు సరఫరా లేదు. కె. నాగభూషణరావు, (పట్వారీ) కొరిపాడు, ఆలంపురం తాలూకా (మ. వ.)

బాలుని చంపిన బంధువుకి మరణశిక్ష

పూనె, జూన్ 23: ఒక విదేశ ఇక్కడ ఇంజనీరింగ్ సమావేశంలో ఒక హోటల్ గదిలో తమ పినతండ్రి కొడుకు పదిహేడ్ల వానిని చాలా ఘోరంగా హత్య చేసినట్లు మహమ్మద్ షేఖ్యా అనే 25 ఏండ్ల ముస్లిం యువకునికి జిల్లా సెషన్సు జడ్జి మరణ శిక్ష విధించారు. నిందితుని అన్న దుర్వ్యాధితో బాధపడ్డ స్థితిలో చనిపోయాడు. అయితే అతనికి విషమిచ్చి మంత్రతంత్రాలతో తమ చిన్నవాడిని చంపాడని నిందితుడు అనుమానించాడు.

పగతీర్చుకునే ఉద్దేశంతో నిందితుడు పినతండ్రిని సమీపంలో ఆయన పడేండ్ల కుమారుడిని పూనాకు తీసుకు వచ్చాడు. అక్కడ సినిమా చూపించాడు. హోటల్ గదికి తీసుకు వెళ్లేటప్పుడు దారిలో బీరు సీసా కొనుక్కొన్నారు. గదికి వెళ్లగానే అ పిల్లవాడి బాలుని వోరు కట్టేశాడు. కాళ్లు చేతులు కట్టివేశాడు. అతనిని నీళ్లలో నిండిన బక్కెట్‌లోకి నీళ్లవాని తలదేసి బాదాడు. ఆ పిల్లవాడు ఊపిరాడక చని పోయాడు.

ధరలు పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 23 ఈనెల 10: లోగడ మునిగిన నాలుగు వారాలలో అన్ని సరుకుల టోకు ధరల సూచి కొంచెం పెరిగింది.



ఉప్పునూతి మరిచెట్ల దివితాలూకా గొల్లంపూడిలో రాష్ట్ర లోడ్డు రవాణాసంస్థ నిర్మించదలచిన కాలనీకి ముఖ్యమంత్రి శ్రీ. చెన్నారెడ్డి మొన్న శంకుస్థాపన చేశారు.

వార్తలు వార్తలు వార్తలు

గద్వాలలో రామచంద్ర క్లినిక్ ప్రారంభం

గద్వాలలో రామచంద్ర క్లినిక్‌కు మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ అంబటిరావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభకు అనేకమంది అధికారులు అనధికారులు విచ్చేశారు. డా. పి. శివారెడ్డి పంపిన సమస్యలపై కార్యక్రమం సాగినది.

నర్సరీల్ సమితి సర్పంచుల సమావేశం

శాసన సభ్యులు శ్రీ ఎస్. రాఘవరెడ్డి అధ్యక్షతన ఇటీవల నర్సరీల పంచాయతి సమితి సర్పంచుల సమావేశం జరిగింది. ఇంతవరకు పరిష్కరించని భూస్వాధీన సమస్యలు రెవిన్యూ అధికారి పర్యవేక్షణలో లోపలోనే పరిష్కరించవలసిందిగా శ్రీ రెడ్డి తెలిపారు. కరువు సహాయం కార్యక్రమాల క్రింద కొటాయించిన 21 పంచాయితీలలో 13 పుర్తి అయ్యాయని, 8 పనులు ఇంకా నిర్మాణంలో ఉన్నాయని ఇంజనీరింగ్ సూపర్ వైజరు శ్రీ జనార్దన్ తెలిపారు.

మధిర సమితి కార్యక్రమాల సమీక్ష

మధిర పంచాయతీ సమితి గత పిదాన చర్చించిన అభివృద్ధి కార్యక్రమాలసమీక్షా సమావేశం అధ్యక్షులు శ్రీ డి. మురళీ కృష్ణ ఇటీవల నిర్వహించారు. బిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ బి. సీతారామయ్య, సమితి పండల విస్తరణాధికారి శ్రీ బి. వి. ఎల్. నరసింహారావు కార్యక్రమాల వివరాలను తెలిపారు. అనంతరం బిల్లా రెవిన్యూ అధికారి సమీపాన ఉన్న బుర్రి రెడ్డి పాలెం సందర్శించారు.

రాయదుర్గం విద్యుత్ ఉద్యోగుల సంఘం

రాయదుర్గం విద్యుదుత్పత్తి సంస్థ ఉద్యోగుల సంఘం ఇటీవల శ్రీ కె. మహమ్మద్ ఉస్మాన్ అధ్యక్షులను సమీపాశేషాద్రి క్రింది వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు

అధ్యక్షుడు—శ్రీ కె. మహమ్మద్ ఉస్మాన్ ఉపాధ్యక్షుడు—శ్రీ బి. వాటాలేశ్, కార్యదర్శి—శ్రీ బి. సి. అనంతనాయక్, సంయుక్త కార్యదర్శి—శ్రీ ఎస్. ఎతీరసాల్, కోశాధికారి—శ్రీ ఎస్. అశ్వర్థ నారాయణ.

గుంతకలు సూపర్ బజార్ డైరెక్టరు

గుంతకల్లు పట్టణంలోని సంతృప్తి సూపర్ బజారుకు శ్రీ వెంకటేశర్మ (డివిజనల్ కోఆపరేటివ్ అధికారి గుంతకల్లు కో—ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు లిమిటెడ్‌కు పై అధికారులు ఎన్నికలు నిర్వహించారు. నూతన పాలక వర్గము 10 సంవత్సరాల పాటు లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

సంతృప్తి సూపర్ బజారుకు డైరెక్టరుగా పోటీ లేకుండా ఈ క్రింది వారు ఎన్నికయ్యారు.

శ్రీయుతులు ఎల్. రామచంద్ర గౌడు, పి. పాంపణ్ణ, బి. నారాయణప్ప, యం. సత్యరంగయ్య, డాక్టరు వి. వి. బాయుడు, టి.ఎన్. యం. రోణగోపాల్, బి.సెట్టి వేణుగోపాల్ సెట్టి, ఎల్. రాజశేఖర్, ఎ. జగదీస్, యం.వి. గౌడు,

గుంతకల్లులో కొలతలు, తూనికలు శాఖ ప్రభుత్వ కార్యాలయము ఏర్పాటు చేశారు.

గుంతకల్లులో వృద్ధాప్య పింఛనులు,దాదాపు 65 సంవత్సరాలు పైబడినవారికి పోస్టు ద్వారా మనియార్డరు జిల్లా కలెక్టరు కార్యాలయము నుండి పంపబడినవి. ఎనుసలివారు సంతోషించారు. డబ్బులుదాని వృద్ధులు ఆందోళన చెందుతున్నారు.

ఖమ్మం సూపర్ బజారు అధ్యక్షుని ఎన్నిక

ఖమ్మం సూపర్‌బజారుకు నూతన అధ్యక్షునిగా శ్రీ మామిడికొండ రంగారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా శ్రీ బొజ్జా లక్ష్మీ నారాయణ ఎన్నికైనారు. డైరెక్టర్లుగా శ్రీయుతులు పి. మధుసూదనరావు, పి. సుందరరావు, ఈదా నారాయణ, కుటుంబాక జన నారాయణ, ఎన్. వెంకటేశర్లు, కె. జగన్మోహనరావు, బి. సంగయ్య, చందాల (కృష్ణమూర్తిగారల ఎన్నుకోబడినారు.

ఎన్నికలను కో ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ పి. జగన్మోహనరెడ్డి నిర్వహించారు.

బిల్లా కేంద్ర సహకార బ్యాంకు నూతన అధ్యక్షులు శ్రీ ఉడతనేని సత్యం, బిల్లా జనరల్ అధ్యక్షులు శ్రీ పాముల్ల యేసుదయ్య, బిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీ వీరవెల్లి నరసింహారావు, కాంగ్రెస్ (ఇ) నాయకులు శ్రీ ఎ. తిరుమలరావు, ఇతరుల వెంకటయ్యగారలు నూతన అధ్యక్షుని కార్యదర్శిని అభినందిస్తూ ప్రసంగించారు. శ్రీ రంగారావు సంస్థను ఎన్నిక కావడం ఇవి రెండవసారి.

బిజినేపల్లి మండలంలో 65 లక్షల పెగా బిల్లులు పంపిణీ

ఇటీవల నిజినేపల్లి సమీపంలో బిల్లా కలెక్టర్ (

కేంద్ర మంత్రివర్గ పునర్నిర్మాణం?

న్యూఢిల్లీ, జూన్ 23 [illegible] ఏర్పడ్డ వార్తా సంస్థ గల పదిదాలు కేంద్ర మంత్రి వర్గ పునర్నిర్మాణానికి దారితీసే [illegible] లేదు. శ్రీ రాజనారాయణను దాదాపుగా అధికారికంగా పున్నట్టుగా ఇక్కడ అనుకుంటు [illegible] బోర్డు పదవిని నిర్వహించిన నిర్ణయం పార్టీకి [illegible] దెబ్బ అని శ్రీ జగజీవన్ రామ్ వ్యాఖ్యానించడం, ప్రధానికి తనకు తాచిన్నట్టు [illegible] ప్రతిపాదిస్తే ఆమోదించడం [illegible] ఉపయోగపున్నా, ఆ పదవిని శ్రీ [illegible] కేటాయించడం ఇష్టపడ్డ మూడు రోజులు నిర్వాలు రాజీనామా అవకాశం పరిశీలించుకుంటేను. ఏమి జరుగుతుందో తెలియదు: రబీరాయ్

బోర్డు నిర్వహణం తరువాత ఏమి జరుగుతుందని పార్టీ ప్రధాన కార్యదర్శి జగజీవన్‌సింగ్‌వర్గం నాయకులలో ఒకరైన అయిన శ్రీ రబీరాయ్‌ని ప్రశ్నించగా 'ఏమి జరుగుతుందో తెలియదు. ఎవరూ చెప్పలేదు. పార్టీ పదవికేను మెయి కోరటంలేదు' అన్నారు.

బోర్డు నిర్వహణూన్ని చాలు దిల్లీగా జగజీవన్‌సింగ్ లక్షిస్తున్నప్పుడు దాని అర్థం పార్టీ పదవిలోనుంచి కాదా అని ప్రశ్నించగా 'పార్టీ ఎందుకు పదవిలో వీలాలి' అని అయిన ఎదురు ప్రశ్న వేశారు.

శ్రీ రాజనారాయణ కొన్ని గంటలకి కనిపిస్తున్న ముఖ్యసమస్యలు పార్టీ ముందుంచారని, అయిన, శ్రీ జగజీవన్‌సింగ్ చేపించిన పార్టీ నిబంధనలు చేయటానికి సవి, అంటే కొందరు క్రమశిక్షణ, క్రమశిక్షణా రాహిత్యం అన్నదానికి గురించి మాత్రమే అలోచిస్తున్నారని అయిన అన్నారు. ఇందువల్ల ప్రధానసమస్యలు పరిష్కారంకావని, పార్టీ సిద్ధాంతాలను సదా పరిరక్షించినవారిపై క్రమశిక్షణచర్య తీసుకోవడంవల్ల పార్టీ బలపడదని అన్నారు.

బోర్డు లేని నిర్వహణాన్ని పునరాలోచించాలని శ్రీ సుల్తాన్‌సింగ్ (ఎం. పి.) అన్నారు.

గురువారంనాడు పటాన్‌చెరువులో 1600 [illegible] అలిన్ పబ్లిక్ స్కూల్‌ను ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి ప్రారంభించారు. అలిన్ పబ్లిక్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్లు శ్రీ ఎస్. ఎం. డి. రావు, చైర్మన్ అజిత్‌సింగ్‌లుకూడా చిత్రంలో ఉన్నారు.

పార్టీ వ్యవహారాలలో జె. పి. జోక్యానికి ప్రధాని వైముఖ్యం

న్యూఢిల్లీ, జూన్ 23 : జనతాపార్టీలో క్రమశిక్షణను పరిరక్షించే వ్యవహారం పార్టీకి సంబంధించిన వ్యవహారాలలో, పార్టీ వ్యవహారాలలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మధ్యవర్తిగా వ్యవహరించడానికి నిరాకరించి ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నట్టు తెలుస్తోంది.

జనతా పార్టీలో ప్రస్తుతంవున్న సంక్షోభం లభిగమించడానికి పార్టీ సభ్యులు అందరూ తమ తమ పక్షాలను నిమ్మరించి, సమైక్యం కావాలని కొద్దిరోజుల క్రితం శ్రీజయప్రకాశ్ నారాయణ్ చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని అయిన శ్రీ రాజనారాయణ్‌పై జరిగిన దాడి ప్రభుత్వాల పతనంలో పరిస్థితి లస్త్ వస్తుంది రావచ్చు.

న్యూఢిల్లీ, జూన్ 23 పాకిస్తాన్‌నుండి వస్తోందంగురు సభ్యుల వ్యాపార ప్రతినిధి పట్టం బాంగ్లాదేశ్, సివిల్‌లను నందర్శిస్తున్నట్టు దివి రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

మునిసిపాలిటీ కార్పొరేషన్ చటాల సవరణ

హైదరాబాదు, జూన్ 22: ఆంధ్రప్రదేశ్‌లో పురపాలక సంఘాలు హైదరాబాద్ నగర పాలక సంఘం ఎన్నికలు గాను 18 నిల్ల పదవులను కలవారి వోట్లు జాబితాలో చేర్చడానికి వీలుగా, మునిసిపాలిటీ చట్టాన్ని, నగర పాలకసంఘం చట్టాన్ని సవరించడానికి రెండు బిల్లులను ప్రవేశపెట్టడానికి, పురపాలక శాఖ మంత్రి శ్రీ పద్మనాభరెడ్డి సభవారు అనుమతి కోరారు.

ఇంతకుముందు జారీచేసిన ఆర్డినెన్సుల స్థానే మంత్రి ఈ సవరణ బిల్లులను ప్రతిపాదించారు.

రావల్పిండి, జూన్ 23: పాకిస్తాన్‌లో పౌర ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం గురించి ప్రధాన రాజకీయ పక్షం వారుకుల సైనిక పాలకుడు శ్రీ జియా ఉల్ హక్‌లో గురువారం చర్చలు జరిపారు.

'బ్యాత'పై కాంగ్రెస్ (ఐ)లో అభిప్రాయ భేదాలు

న్యూఢిల్లీ, జూన్ 23

పార్టీ భవిష్యత్తు నిర్ణయించడానికి వెంటనే 'ఎ. ఐ. సి. సి.' ని సమావేశపరచాలని పార్లమెంటులో కాంగ్రెస్ (ఐ) పక్షం కార్యదర్శి శ్రీ కల్పనాథ్‌రాయ్ లేదా పార్టీ అధ్యక్షులు శ్రీమతి గాంధీకి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం పార్టీ పరిస్థితులనూ, శ్రీ కల్పనాథ్‌రాయ్ కోరుతున్నారు 'అనిగక్త' సి. ఐ. సి. సి. సమావేశం' అని ఈ ప్రకటనలో వాడిన పదజాలం ఇట్టి అర్థమనుపరుస్తున్నది.

'బ్యత' గురించి పదేపదే మాట్లాడడం వల్ల పార్టీలో గందరగోళం పెరిగిపోతున్నదని అయిన తన ప్రకటనలో ఒక చోట పేర్కొన్నప్పటికీ, ఉత్తరం కాంగ్రెస్ అధ్యక్షులు (ప్రస్తుతం కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్) లభిప్రాయాలతో శ్రీ రాయ్ సహకరిస్తున్నట్టు స్పష్టపరుచింది.

శ్రీ రాయ్ ప్రకటన వల్ల శ్రీమతి గాంధీకి సన్నిహితులైన సీనియర్ పార్టీ వాయకులు [illegible] స్వరం చేశారు. అల్లాబాద్‌లో, ఢిల్లీలో శ్రీమతి గాంధీపనిన ప్రకటనలబట్టి ఏ క్ష ఎ. ఐ. సి. సి. రిరిగి సమావేశపరచవలసిన సూచనకు అవేం అంత సుముఖంగా ఉన్నట్టు కన్పించడం.

కాంగ్రెస్ (ఐ) సభ్యులు బహిరంగంగా శ్రీమతి గాంధీకి ఒక విజ్ఞప్తి చేయడం ఇది మొదటిసారి.

తెలుగు పుస్తక పరిశ్రమపై 24 న సదస్సు

హైదరాబాదు, జూన్ 23 ఆధునిక తెలుగు పుస్తకాల ప్రచురణ" అంశంపై నేషనల్ బుక్‌ట్రస్టు అధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ నుండి 26వ తేదీవరకు జూబ్లీ హాలులో ఒక సదస్సు నిర్వహించ బోతున్నట్టు ఎన్. బి. టి. డిప్యూటీ డైరెక్టరు లోకనాథ్ భట్టాచార్య పత్రికా సమావేశంలో తెలిపారు.

ఈ సదస్సులో భారతీయభాషలకు, ప్రచురణపై పబ్లిషర్లు, సమస్యలను సమగ్రంగా పరిశీలిస్తారు. వచ్చే డిసెంబర్‌లో భారతీయ భాషల్లో పుస్తకాలను తెలుగులో ప్రచురించటం ఎలా వరకు సాధ్యం, ఎదురయ్యే సమస్యలను కూడా పరిశీలిస్తారు. పుస్తకాల ప్రచురణలో ఆంధ్ర మహిళా రచయిత్రులు చేస్తున్నదేమి, తెలుగులోని వార్తా పత్రికలు హ్యాండ్బుక్స్ బాలల సాహిత్యానికి ఎన్. బి. టి. చేస్తున్న సేవ గురించి కూడా చర్చిస్తారు. గ్రంథాలయాల బాధ్యత పుస్తకాల కొనుగోలు, వానికి పబ్లిషర్లు చేసే సేవ ప్రసక్తి విస్తారు.

ఈ సదస్సుకు చైర్మన్‌గా అంతర్జాతీయ తెలుగు సంస్థ డైరక్టరు డా. పి. ఎస్. ఆర్. అప్పారావు, కెన్సిలర్ డైరక్టరుగా డా. కె. వీరభద్రరావు, వీరు రిపోర్టర్‌గా శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం వ్యవహరిస్తారు. ఈ సదస్సులో మొత్తం 40 మంది వక్తలు పాల్గొంటారు. వీరిలో 15 మంది పత్రికా రంగానికి చెందిన వారుంటారు.

తెలుగు పుస్తక పరిశ్రమను ఇంతవరకు సాధించిన అభివృద్ధిని గుర్తించుకుని, భవిష్యత్తులో దీనిని మరింత వృద్ధిపరచే హామీలను ఈ గోష్ఠిలో అన్వేషిస్తారు.

బాంకు గుమాస్తాల బంబోతుల వేతనాలు: జులైలో తిరిగి చర్చలు

బెంగళూరు, జూన్ 23: బ్యాంకింగు పరిశ్రమలో గుమాస్తాలు, బంబోతుల వేతన స్కేళ్లు సవరించడంపై ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్, అ. భా. బ్యాంకు ఉద్యోగుల సంఘం, భారత జాతీయ బ్యాంకు సిబ్బంది కాంగ్రెసులమధ్య రెండు రోజులుగా సాగుతూ వచ్చిన చర్చలు అసంపూర్తిగానే వుండిపోయాయి. తిరిగి బోర్డు బయిలో ఆరో నెల మొదటివారంలో కొనసాగుతాయి, ప్రతిపాదిక వేతనం స్కేళ్లు గురించి చాలా వరకు వప్పకడం కుదిరింది, కాని కరువు భత్యంపై పరస్పరం ఆమోదయోగ్యమయిన మార్గం చిక్కులను కల్పిస్తున్నప్పటికి విస్తృత సీరు పర్గాల ద్వారా తెలిసింది.

రెండు రోజుల చర్చలు 22 న ముగిశాయి.

అస్సాంలో వరదలు: పంటలు, ఇళ్ళు ధ్వంసం

గౌహతి, జూన్ 23: గడచిన ఇరవై నాలుగు గంటలలో అస్సాంలో కుంభవృష్టి నమోదైనదని దిబ్రూగర్‌నుండి దుర్వార్త వరకు 300 కిలోమీటర్లు పొడవున ఉన్న బ్రహ్మపుత్ర (బ్రహ్మపుత్ర) లోయలో బ్రహ్మపుత్ర, దాని ఉప నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నదులలో అనేక చోట్ల పాలాలు, జనవాసాలు కొట్టుకు, ఇళ్లు మునిగిపోయాయి.

ఈ వ్యవధిలో 180 మిల్లి మీటర్ల వర నమోదైనది.

షిల్లాంగ్, జూన్ 23: బ్రహ్మపుత్ర నది నీటి మట్టం విపు అపాయం గుర్తును దాటింది. ఈ రోజు నది నీటి మట్టం దిబ్రూగర్‌లో అపాయం గుర్తుకన్నా ఇరవై ఐదు సెంటీమీటర్లు, జోర్హాట్‌లో ముప్పయి సెంటీమీటర్లు ఉన్నదని అధికారవర్గ సమాచారం తెలుపుతున్నప్పటికీ అనేక నదులు కూడ విపరీతంగా పొంగి ప్రవహిస్తున్నాయి. వాటి నీటి మట్టాలు అపాయం గుర్తులకు బాగా పైన ఉన్నాయి.

వచ్చే ఇరవై నాలుగు గంటలలో అస్సాంలోని అనేక నదుల నీటి మట్టం పెరిగిపోవడం కొండచరియలపైనా మోపుచేసి ప్రజలలో బరువు ఎక్కువ అవుతుందని కేంద్ర వరదల హెచ్చరిక విభాగం తెలిపింది.

సమితిలో 14 శాతం సర్పంచ్ పదవులు షెడ్యూల్డ్ కులాలకు కేటాయింపు

సర్పంచ్ పదవికి ప్రత్యక్ష ఎన్నిక: శాసనసభలో మంత్రిచే బిల్లు ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23

వచ్చే— షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉన్న పంచాయితీ సమితుల్లోనూ, 14 శాతం సర్పంచ్ పదవులను పరిశీలనులకు, రాష్ట్రంలోని 6 శాతం సర్పంచ్ పదవులు గిరిజనులకు కేటాయించడానికి వీలు కల్పిస్తూ, 1964వ సంవత్సరం గ్రామ పంచాయితీల చట్టాన్ని సవరించే బిల్లు ప్రతిపాదించడానికి రాష్ట్ర శాసన సభ యిందాక పంచాయితీ రాజశాఖ మంత్రికి అనుమతిస్తోంది.

పంచాయితీ రాజ శాఖామంత్రి శ్రీ ఎం. బాగా రెడ్డి బిల్లును ప్రతిపాదించారు. పంచాయితీ సర్పంచ్‌లు ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకోబడి ఉంటుంది.

అపాధారణ పరిస్థితుల్లో 300 జనాభా గల గ్రామానికి కూడా అయిదుగురు సభ్యులతో పంచాయితీని ఏర్పాటు చేయడానికి కూడా బిల్లులో వీలు కల్పించారు.

లంబాడులు, యానాదులు, ఎరుకల వారి జనాభా జనాభా లెక్కలను ప్రత్యేకంగా లభిపాలుచేయడానికి కూడా బిల్లులో వీలు కల్పించారు. ఈ కులాల వారిని ఇప్పటి షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారుగా ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుత పంచాయితీ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచ్‌ల పదవీ కాలాన్ని 31—3—79 వరకు పొడిగిస్తూ చట్టంలో సవరణ ప్రతిపాదించారు.

1955వ సంవత్సరం శిరి హక్కుల చట్టం క్రింద సర్పంచ్ లేదా ఉప సర్పంచ్ లేదా పంచాయితీ సభ్యుడు నేరం చేసినట్లయితే వారిని ఆయా పదవులనుండి వెంటనే తొలగించడానికి కూడా బిల్లులో ఉద్దేశించబడింది.

పల్ప హోర్ ఫైర్‌గల యంత్రాలను నెలకొల్పుకునే సందర్భంలో గ్రామ పంచాయితీల ఆమోదం పొందడానికి నిబంధనలు సవరించడానికి ఈ బిల్లుద్వారా ప్రభుత్వానికి అధికారం లభించబడుతుంది.

అనేక గ్రామ పంచాయితీల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నందున పంచాయితీ ఎన్నికల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. పంచాయితీ ఎన్నికలకు రూ. 1.12 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేస్తున్నట్లు మంత్రి శ్రీ బాగారెడ్డి వివరించారు.

పంచాయితీ సర్పంచ్ పదవులకు పోటీ చేసే అభ్యర్థుల వయస్సు 21 ఏళ్లకు తగ్గరాని బిల్లులో ప్రతిపాదించారు.

పంచాయితీ సభ్యులైన వారు సర్పంచ్‌గాను, పంచాయితీ సమితి అధ్యక్షుడు గాను, జిల్లా పరిషత్ అధ్యక్షుడు గాను పోటీ చేయడానికి వీలులేదు.

సర్పంచ్ లేదా పంచాయితీ సమితి అధ్యక్షుడు లేదా జిల్లాపరిషత్ అధ్యక్షుడు అయినవారు సభ్యులుగా పోటీచేసే వీలు లేదు.

గిరిజనులకు కేటాయింపబడిన సర్పంచ్ పదవులకు గిరిజనులు, షెడ్యూల్డ్ కులాలకు కేటాయింపబడిన సర్పంచ్ పదవులకు ఆ కులాలవారు మాత్రమే పోటీచేయడానికి అర్హులు. గ్రామ జనాభాలో షెడ్యూల్డ్ కులాల జనాభా ఎక్కువగా వున్నచోట్ల సర్పంచ్ పదవి షెడ్యూల్డ్ కులానికి కేటాయిస్తారు.

గిరిజనుల జనాభా గ్రామ జనాభాలో 25 శాతానికి తగ్గని చోట, సర్పంచ్‌పదవి గిరిజనులకు కేటాయించబడుతుంది.

అలాగే రాష్ట్ర ఉభయ శాసనసభలకు చెందిన సభ్యులు గాని, పార్లమెంటు సభ్యులు గాని, సర్పంచీలుగా పోటీ చేయడానికి వీలులేదు. అలాగే సర్పంచ్ ఎన్నికైనా శాసన సభ్యులుగా లేదా పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైతే, 15 రోజులలోగా వారు సర్పంచ్ పదవికి రాజీనామా చేయాలి. లేకపోతే శాసన సభ్యత్వం లేదా పార్లమెంటుసభ్యత్వం కోల్పోతారు.

వోటింగ్ హక్కును 21 ఏళ్లనుండి 18 ఏళ్లకు తగ్గిస్తూ ఈనెల 7వ తేదీన జారీచేయబడిన ఆర్డినెన్సుస్థానే, 1964 గ్రామ పంచాయితీ చట్టానికి సవరణను వెనక్కు మరో బిల్లునుకూడా పంచాయితీ రాజ్ మంత్రి ప్రతిపాదించడానికి సభవారు అనుమతి ఇచ్చారు. శాసనసభ సభ్యులకు లభ్యమయిన సౌకర్యాలు చేసిన వోట్లు జారీలాలు ఇస్తారు. శాసనసభ సభ్యులకు లభ్యమయిన సౌకర్యాలు వివరిస్తారు. యువకులకు గ్రామ పంచాయితీల్లో ఎక్కువ ప్రాతినిధ్యం కల్పించడానికి వోటింగ్ వయోపరిమితిని తగ్గించినట్లు మంత్రి వివరించారు.

18 నిల్ల వయస్కులకు వారి తాజా వోట్లు జాబితాలు తయారుచేయించి దానికి రూ. 115—19 లక్షల వ్యయం కాగలదని అంచనా వేసినట్లు మంత్రి శ్రీ బాగారెడ్డి వివరించారు.

ఇందిరా కాంగ్రెసులో ఏడుగురు శాసనసభ్యులు చేరిక

హైదరాబాద్, జూన్ 23 :

ఇందిరా కాంగ్రెసు పక్షంలో ఈ క్రింది నియోజకవర్గాలకు చెందిన సభ్యులు శ్రీధరి కందులు పొందిన శుక్రవారం రాజ్ భవన్‌లో గ్రామ పంచాయితీ ప్రతినిధులు ప్రకటించారు. శ్రీయుతులు పండితి వెంకట కృష్ణారావు, కె. బుచ్చయ్య, పి. వి. పాపయ్య, బి. శివారెడ్డి, పి. ఇంద్రారెడ్డి, రాజయ్య, వి. పరమేశ్వరరావు

'జలకన్య' కాపురానికి అనువైన చోటుకోసం అన్వేషణ

న్యూఢిల్లీ, జూన్ 23

భావుకులైన కవులు జలకన్యం గురించి అనేక కథలూ కావ్యాలూ పుట్టించారు. నిజానికి జలకన్యజాతులు జీవి ఏదీ లేకపోయినప్పటికీ జలకన్యను పోలిన జలచరం ఒకటి వుంది. దీని పేరు డూగాంగ్. ఈ జీవిని చూసే కవుల ముగ్ధుడవడిపోయి జలకన్యను సృష్టించాలని అభిప్రాయపడ్డారు.

ఇప్పుడు ఈ డూగాంగ్‌ల కాపురం పెట్టడానికి అనువైన ప్రదేశంకోసం బ్రిటిష్ శాస్త్రజ్ఞులు అన్వేషిస్తున్నారు. హిందూమహా సముద్రంలోని చాగోస్ ద్వీపసమూహానికి బ్రిటన్ 40 మంది శాస్త్రజ్ఞులను, సైనికసిబ్బందిని ఈ పని మీద పంపిస్తోంది.

ఇక్కడ డూగాంగ్‌ల కాపురం పెట్టడానికి అనువైన ప్రదేశాలు వున్నాయా లేవా అనేదానిని పరిశీలించడానికి వారు పరిశోధిస్తారు. ఇందుకు 12 నెలలు పట్టవచ్చునని భావిస్తున్నారు.

ఈ డూగాంగ్ చాలా అందమైన జలచరం. ఇది ప్రపంచంలో చాలా తక్కువగా వున్నది. ఇది సముద్రంలోని గడ్డి తింటుంది. ఈ జీవి అంతరించి పోకుండ కాపాడాలన్నది ఈ ప్రయత్నానికి ప్రధాన కారణం.

ఈ ప్రయత్నం పరిపక్వ శ్రీలంక మంచో, అబ్బాసోధీనంచే రెండు మగ డూగాంగ్‌లనూ, నాలుగు ఆడ డూగాంగ్‌లనూ పట్టుకొచ్చి అక్కడ కాపురం చేయిస్తారట.

కర్నూలుజిల్లా నాటుపొగాకు నెలాఖరులోగా కొనుగోలు

-మంత్రి హామీ

హైదరాబాదు, జూన్ 23:

కర్నూలు జిల్లాలో నిల్వఉన్న నాటు పొగాకు నెలాఖరులోగా కొనుగోలుచేయడం పూర్తి కావలసిన వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎడ్లపాటి వెంకటరావు శుక్రవారం శాసన సభలో వెల్లడించారు.

కర్నూలు జిల్లాలో నిల్వఉన్న పొగాకు అరికట్టేందుకు వి. ఎల్. టి. డి. అధికారులతో సమావేశం జరిగింది. దానికి అధికారులు, మంత్రులు, అధికారులు హాజరయ్యారు. 20వ తేదీలోగా గత్యంతరం నిల్వచేసిన 26 మిలియన్ కిలోల పొగాకు పరిమాణం గాకుండా 30 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుకు వి ఎల్ టి డి అధికారులు అనుమతించాలని శ్రీ వెంకటరావు కోరారు. అయితే 19వ తేదీ నుండి లోపల 35 లక్షల కిలోల కొనుగోలు చేస్తున్నారని మంత్రి తెలిపారు.

శ్రీ అయ్యపు రెడ్డి పొగాకు నిల్వ ఉన్న పొగాకు 20 శాతం కూడా వి. ఎల్. టి. డి. కొనుగోలు చేయలేదన్నారు. ప్రభుత్వం పెంచిన ధరలు తీసుకోనకపోతే జిల్లాలో రైతులు రుణగ్రస్తులు చేయు నష్టపోవలసి వస్తుందని హెచ్చరించారు.

హర్యానా, రాజస్థాన్, పంజాబ్ నాయకుల హర్షం

చండీఘర్, జూన్ 23

కమ్యునిస్టుల రాజీనామాకి శ్రీ రాజనారాయణ్, అదిలరులను సంజయ్‌పై కోరాలని పార్లమెంటరీబోర్డు నిర్ణయించినందుకు హర్యానా జనతాపార్టీ నలుగురు ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు హరం వెలిబుచ్చారు.

పార్టీ, దాని ప్రయోజనాలను కాపాడే ప్రతి వ్యక్తి పార్లమెంటరీబోర్డు, జాతీయ కార్యవర్గానికి మద్దతు ఇవ్వాలని ప్రధాన కార్యదర్శులలో ఒకరైన శ్రీ భజన్‌లాల్ ఒక ప్రకటనలో కోరారు. బోర్డు నిర్ణయాన్ని హర్షించినవారి ప్రతినిధిగా అయిన ఈ ప్రకటన చేశారు.

అయితే శ్రీ రాజనారాయణ్‌గారు క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడ్డ మిగిలిన వారి పేర్లనికూడా పేర్కొని వుండవలసిందని వీరు అన్నారు.

కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ రాజనారాయణ్ అదిలరుల వద్దనుండి సంజయ్‌పికోరడానికి జనతాపార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు తీసుకున్న నిర్ణయం పట్ల పంజాబ్‌ముఖ్యమంత్రి, పన్నుల మంత్రి శ్రీ హితాభిలాషి హర్షాన్ని ప్రకటించారు.

పార్లమెంటరీ బోర్డు నిర్ణయం సరైనదే నని అయిన పి. టి. ఐ. నివేదికతో హర్షాన్ని వెలిబరులతో హర్షాన్నిచూపిన ఈ లభిప్రాయం వెల్లడించారు.

ప్రస్తుతం కాంగ్రెస్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న శ్రీ జె. బి. పటాన్‌కు, కమ్యూనిస్టు లకుకూడా పార్టీకి పోటీగా ఇప్పుడు ఉనికిలోనున్న ఇతర పార్టీల కాంగ్రెస్ నాయకుల ప్రయత్నాన్ని తాము వ్యతిరేకించినవి అయినప్పటికీ శ్రీ ఎస్ అన్నారు.

ఆర్.టి.సి. సిబ్బంది సమ్మె న్యాయంకాదు: యాజమాన్యం

హైదరాబాదు, జూన్ 23

ఢిల్లీలోని వీ యిరర రవాణా సంస్థలో పోల్చి చూచినప్పటికీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వేతనాలు, అలవెన్సులు చాలా మెరుగ్గా ఉన్నాయని, ఈ దృష్టి ఈ నెల 20వ తేదీ అర్ధరాత్రి ఎవ్వరైనా సమ్మెచేయటానికి ఆర్. టి. సి. ఉద్యోగులు సంసిద్ధం కావటం న్యాయసమ్మతంగాకాదని వీ. పీ. ఎస్. ఆర్. టి. సి. జనరల్ మేనేజర్, చైర్మన్—చైర్మన్ శ్రీ ఆర్. ప్రభాకరరావు తెలిపారు.

రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్న తరుణంలో అసంబద్ధమైన ప్రయోజనాలకు ఇబ్బంది కల్గించే విధంగా సమ్మెకు దిగివద్దని ఆయన సిబ్బందికి సలహా యిచ్చారు. ఎక్స్‌గ్రేషియాను 4 శాతం నుంచి 8.33 శాతంకు పెంచాలని, ప్రభుత్వంతో గుంటూరులో డి. వీ. చెల్లింపు వీ. డి. ఎస్. చెల్లింపు ఆర్. టి. సి. ఉద్యోగుల యూనియన్ కోరింది. వీటిని నిర్వహించటానికి అప్పీడేసన్‌కు రు. 160 లక్షల వ్యయం కాగలదని, ఒక్క ఏడాదిలోనే కార్పొరేషన్ ఒక్కసారిగా చెల్లించడం సాధ్యం కాదని శ్రీ ప్రభాకరరావు వివరించారు. ఉద్యోగుల కోర్కెలను తీర్చడానికి కార్పొరేషన్‌కు ఆర్థిక స్థోమత లేదని దృష్టి ఆర్. టి. సి. ఉద్యోగులు అర్థంచేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఆర్థికపరమైన సమస్యలు పరిష్కారమవుతున్నాయని, ఈ విధంగా సమ్మెకు దిగడం అన్యాయమైనదని, శ్రీ ప్రభాకరరావు వివరించారు.

ఉభయ కాంగ్రెస్‌ల ఐక్యతకు అవకాశం శూన్యం: స్టీఫెన్

కాన్పూర్, జూన్ 23 కాంగ్రెస్ పార్టీలో కొందరు నాయకులు పార్టీ తన ప్రత్యేక ప్రతిపత్తిని నిలబెట్టుకోవాలని కోరుతున్నారు కాలం అనుకూల ఎ.ఐ.సి.సి. సమావేశం గురించిగాని, ఐక్యతకు ఆరాటపడుతున్నవారు అన్ని పిలుచుకోవడంగాని అసంబద్ధమని కాంగ్రెస్ (ఐ) నాయకుడు శ్రీ పి. శివం. స్టీఫెన్ వ్యాఖ్యానించారు.

శ్రీ స్టీఫెన్ లోక్‌సభలో కాంగ్రెస్ (ఐ) పక్షనాయకుడు. అయిన విలేకరులతో మాట్లాడుతూ ఈ అభిప్రాయం వెల్లడించారు.

ప్రస్తుతం కాంగ్రెస్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న శ్రీ జె. బి. పటాన్‌కు, కమ్యూనిస్టు లకుకూడా పార్టీకి పోటీగా ఇప్పుడు ఉనికిలోనున్న ఇతర పార్టీల కాంగ్రెస్ నాయకుల ప్రయత్నాన్ని తాము వ్యతిరేకించినవి అయినప్పటికీ శ్రీ ఎస్ అన్నారు.

భార్య, కుమార్తెతో రేడియోగా మంత్రి శ్రీ జగ్ జీవన్ రామ్

అంబోదరుడికు వరప్రసాదం

హైదరాబాదు, జూన్ 23

కొందరు అధ్యాపకులకు అన్నీ ఉంటాయి. మేడలు, మిద్దెలు, కార్లు, కావలసినంత డబ్బు. కాని దేనిలో ప్రయోజనం. కాలాలని మోజుపడ్డ అహారాన్ని కడుపారబుసుకోవడం అధ్యాపకుడి వారికి లేదు. అందుకు కారణం కొందరికి అజీర్ణం, జీర్ణశక్తిలోపంఅయితే మరి కొందరికి లంబోదరులై బరువు పెరుగుతుందనే భయం. ముఖ్యంగా సినీ నటీనటులు జోడీలు ఈ కోవలోకి వస్తారు. పొట్ట పెరిగి బరువెక్కితే జడకిలు పివుంటే ఇబ్బంది. పిలో హీరోయిన్‌లకు బుకింగ్‌లు వుండవు.

ఈ రెండువరకం వారి కోసం భోపాల్ బయోమెడికల్ ఇంజనీరింగ్ విభాగానికిచెందిన అయిదుగురు ఇంజనీర్లు ఒక యంత్రం రూపొందించారు. ఇష్టమొచ్చిన భోజనం చేసిన వారు పైభాగం ఈ యంత్రం అధారంగా రోజుకు అయిదు నిమిషాలు నిల్చిన వ్యాయామంచేస్తే—అంటరువాలఇరవైనాలుగు గంటల యాభై అయిదు నిమిషాలలో ఎన్ని పొర్లు ఎక్కువస్తున్న భోజనం చేసినా పొట్ట పెరిగితే ప్రమాదంలేదు. ఇంకేమీ కూర్చుంగా ఈ వ్యాయామం నిమిషంలోపే బోర్డుపడుతాని శాస్త్రవేత్తలు వెల్లడించారు. కొందరికైనా మోపుచేసి ఇళ్లలో బరువు తగ్గుతుంది.

ఆస్పత్రి వైద్యుడి ఆత్మహత్య

కర్నూలు, జూన్ 23 : ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడు ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన పేరు డి. ఎల్. ఎన్. రావు. ఆయన ఆత్మహత్యకు కారణాలు తెలియవలసి వున్నాయి.

మీరు పద్మావతి గ్రూపులో చేరడం ద్వారా

మొదటి వెంబడి నెలలో మీ ఆదాయం ప్రతి రెండవ వెంబడి నెలలో రూ. 1,000,000 లు గెలుపొందవచ్చును.

ఇంకనూ రు. 34 లక్షల విలువ గల బహుమతులను 7 ఆగస్టు నుండి తదుపరి 60 వెంబడి నెలలు క్రమంగా 95000 లు బహుమతులలో గెలుపొందవచ్చును. త్వరపడండి! 7 జులై 1978 లోగా మీరు "పద్మావతి గ్రూపు"లో యిప్పుడే !! చేరలేకపోతే మీరు దురదృష్టవంతులు నేడే చేరండి.

మొదటి డ్రా హైదరాబాద్‌లో 7 ఆగస్టు 1978వ జరుగుతుంది. మరిన్ని వివరాలకు సంప్రదించండి/వ్రాయండి. మీ సమీప బ్రాంచి లేదా ఏజంటులేదా

"గుజరాత్ సేవింగ్స్"

[illegible]

అర్థరాత్రి ఆత్మహత్య

[illegible]

వధూవరులను ఆశీర్వదించి ఇచ్చునది
"గమ్మత్తుగూడుబారులు"
సినిమాకు రెండు బాల్కనీ టికెట్లు

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రైతు కుటుంబాలు రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డిని కలిసిన సందర్భంలో శ్రీ రెడ్డి ఒక రైతు బిడ్డను ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్న దృశ్యం.

ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలి: సర్పంచుల విజ్ఞప్తి

హుజూరునగరు, జూన్ 23: రాలూరా లకిని ఎత్తిపోతలపథకాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నిర్వహిస్తూ, అయకట్టు రైతు లనుండి పనులు చేసినట్లే నీటిపన్ను పనులు చేసే వాణిజ్య బ్యాంకులకు, లిఫ్టింగ్ సంస్థలకు బుణాలు చెల్లించాలని హుజూరు నగర్ సర్పంచుల సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఇటీవల తీర్మానించింది. సమావేశానికి శాసన సభ్యుడు శ్రీ లర బండి లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు.

ESTD 1921
తారపావిన్
100% స్వదేశీ వాడకపు ప్రూఫ్
లారీలకు, బస్సులకు, వ్యాన్లకు, ట్యాక్సీలకు
మోటార్ వాహనాలకు సంబంధించిన అన్ని రకాలు లభించును
వెంకటరత్నం సూర్యనారాయణ & సన్స్
ఫోన్ నెం. 35 సామర్లకోట తూ.గో.జిల్లా

జంట నగరాలకు రు. 912 లక్ష లఖర్చుతో గృహ నిర్మాణం

హైదరాబాదు, జూన్ 23

ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ మండలి 1978—79 సం. కి రు. 807 లక్షలతో బడ్జెట్ రూపొందించింది. రాష్ట్రప్రభుత్వం నుంచి రు. 120 లక్షలు, 'హడ్కో' నుంచి రు. 335 లక్షలు, ఇతర మార్గాల నుంచి రు. 277 లక్షలు లభించగలదని అంచనాతో ఈ బడ్జెట్ రూపొందించారు.

అయితే ప్రణాళికా నిధులు, జీవితబీమా సంస్థ రుణాలు, అభివృద్ధికి, హౌసింగ్‌మార్కెట్ రుణాల ద్వారా లభించే సొమ్ముతోనే గృహ నిర్మాణ మండలి వారి కార్యక్రమంచేపట్టా లని ప్రభుత్వం పరుతు విధించింది. రాష్ట్ర ప్రభుత్వం గృహనిర్మాణ రుణాల క్రింద మండలికి రు. 113.32 లక్షలు కేటాయించింది. ఇందులో అల్పాదాయ వర్గం గృహ నిర్మాణ పథకానికి రు. 56 లక్షలు, మధ్యాదాయవర్గాల గృహ నిర్మాణ నికి రు. 40 లక్షలు, భూమి సేకరణ, అభివృద్ధికి రు. 15 లక్షలు ఉద్దేశించారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లో గృహ నిర్మాణ పథకాల అమలుకు 1978—79 సం. బడ్జెట్‌లో రు. 149.88 లక్షలు కేటాయించబడింది. ఆర్థికంగా బలహీన వర్గాల వారికి 81 గృహాలు, అల్పాదాయ వర్గాలకు 222 గృహాలు, మధ్యాదాయవర్గా లకు 87 గృహాలు నిర్మించేందుకు ఈసొమ్ము ఉద్దేశించారు.

ఇదిగాక జంటనగరాల్లో జిల్లాల్లో ఎమ్.ఐ.జి, ఎల్.ఐ.జి, ఇ. డబ్ల్యు. యస్. తరహా గృహాలు రు. 912 లక్షల ఖర్చుతో నిర్మించే పథకాలు పరిశీలనలో ఉన్నాయి. అయితే 1978—79 బడ్జెట్‌లో ఇందుకు రు. 62 లక్షలు మాత్రమే కేటాయించారు.

1978—79 సం. బడ్జెట్‌లో పంజాగుట్ట, బాగ్, లింగంపల్లి, సైదాబాద్, కందికల్, మహబూబ్ మాన్షన్, బిగంపేటలో భూమి సేకరణకు, ఫతేనగర అభివృద్ధికి రు. 40 లక్షలు కేటాయించారు.

ఇదిగాక కర్నూలు, నిజామాబాద్, కాకినాడ, ఏలూరు, ఖమ్మం, మెదక్, విజయవాడ, వైజాగ్, ఒంగోలు, చిత్తూరు, అనంతపురంలో భూముల సేకరణ, అభివృద్ధికి పురి రు. 26.34 లక్షలు కేటాయించారు.

నంద్యాల కాలేజి విద్యార్థులచే కిలో మీటరు రోడ్డు నిర్మాణం

నంద్యాల, జూన్ 23 స్థానిక పి. యస్.సి. కె. వి. యస్. సి. కళాశాల జాతీయ సేవా ప్రణాళికకు చెందిన 53 మంది స్వచ్ఛంద సేవకులు ఒప్పటికి 15 కిలో మీటర్ల దూరమున్న నున్న పిణ్యం గ్రామంలో 8 రోజులుగా గ్రామానుండి ఒక కిలో మీటరు దూర మున్న శ్రీ పాలేశ్వర దేవాలయం వరకు గల ఒక కిలో మీటరురోడ్డు పని ఈ మధ్య పూర్తి చేశారు. ఈ శిబిరం ముగింపు సందర్భంగా పి. యస్. సి. కె. వి. యస్. సి. కళాశాల ప్రిన్సిపాలు మేజరు శ్రీ ఎ. వెంకటేశ్వరరావు అధ్యక్షతన సభ జరిగింది. వ్యాపారస్థుల నిర్వాహకుల శ్రీ జి. వి. యస్. ప్రసాదు నివేదికను సమర్పించారు. విద్యుద్వ్యక్తి డివిజనలలుంజనీరు శ్రీ వి. నారాయణ రెడ్డి విద్యార్థుల కృషి నభినందిస్తూ గ్రామీణ మౌలిక అలంకరణ కార్యక్రమంలో వారి సేవలను ఉపయోగిస్తామన్నారు. వారు స్వచ్ఛంద సేవకులకు యోగ్యతా పత్రములు నివ్వగలరు. విద్యార్థుల తరపున శ్రీ వి. నరసరాజు, పద్మనాభన్, గురుస్వామి మాట్లాడారు. శ్రీ కె. వి. యస్. నరసయ్య వందన సమర్పణ చేశారు.

పొగాకు రైతుల నిరాహారదీక్ష

రైతులవద్ద యున్న కొల్ల విలువచేయు బీడి పొగాకును తక్షణమే ప్రభుత్వంవారు ఇ. యల్. టి. వి. కంపెనీ ద్వారా సక్రమధర కొనుగోలు చేయాలని కోరుతూ గలవేమల రైతు నాయకుడు శ్రీ బెడుదూరి అక్కిరెడ్డి, వ్యవసాయ కూలీ నాయకుడు వాణాల జె. పుల్లయ్య కంపెనీ కార్యాలయం ముందు 9వ తేది నుండి నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు. శుక్రవారం వారు మధ్యలర గత నీటి పారుదల శాఖామంత్రి శ్రీ కందుల పోబుళరెడ్డి క్యాంపు వద్దకు వెళ్లి పై నాయకులను పరామర్శించారు.

వ్యవసాయ మార్కెటు అధ్యక్షులు శ్రీ గవి వెంకటయ్య, శ్రీ పి. వి. రామకృష్ణ రెడ్డి జి. యల్. టి. డి. అధికారులను కలసి రైతుల

తాత్కాలిక ఉద్యోగులకృతజ్ఞత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 23

తాత్కాలిక ఉద్యోగులకు ప్రత్యేక పరీక్ష నిర్వహించి, ఫలితాలు ప్రకటించేవరకు ఎవరినీ ఉద్యోగం నుండి తొలగించడం జరగదని రాష్ట్ర మంత్రిమండలం చేసిన నిర్ణయానికి తాత్కాలిక ఉద్యోగుల ప్రతినిధి శ్రీ అనంత నాగేశ్వరావు హర్షం వెలిబుచ్చారు.

తాత్కాలిక ఉద్యోగుల అభ్యర్థనపై మంత్రిమండలం తీసుకున్న నిర్ణయానికి ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డికి, మంత్రులకు [illegible] తెలిపారు.









Published and Published for Nagaswara Ram Estates Private Ltd., by S. Nagaswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor S. Radha-Krishna, Phones: 36992, 85867